PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 157, సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 28 - జూలై - 2026 , వెల రూ.5/-

## ఆసుపత్రి నుంచి సోనమ్ వాంగ్‌చుక్ డిశ్చార్జ్.. నేరుగా అక్కడకు..

గురుగ్రామ్: పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ సోమవారం గురుగ్రామ్‌లోని మెదాంతా




ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆయన 6 రోజుల పాటు అక్కడ చికిత్స పొందారు. మెదాంతా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వెంటనే సోనమ్ వాంగ్‌చుక్ తన భార్య గీతాంజలి ఆంగ్మోతో కలిసి రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీకి కృతజ్ఞత చెప్పేందుకే వచ్చానని వాంగ్‌చుక్ అన్నారు.

## హైకోర్టు సంచలన నిర్ణయం..
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలగింపునకు ఆదేశాలు

- ఐజీ స్థాయి అధికారిని నియమించాలని సూచన
- చీఫ్ సెక్రటరీకి కోర్టు స్పష్టమైన ఆదేశాలు
- లోతుకుంట భూవ్యవహారంపై విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు
- 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం
- బేషరతు క్షమాపణలు తెలిపిన రంగనాథ్




హైదరాబాద్, : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. వరుసగా కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదవుతున్న నేపథ్యంలో ఆయన్ను కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆయన స్థానంలో ఐజీ స్థాయి అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం సహించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది.




## రేవంత్ రెడ్డి 21 ఏళ్ల వయసు ప్రతిపాదన.. తెలంగాణ బీజేపీ చీఫ్ తీవ్ర ఆగ్రహం

చట్టసభలకు పోటీ చేసే కనీస వయసును 21కి తగ్గించాలన్న సీఎం

ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే ఈ ఎత్తుగడ అని రామచందర్ రావు ఆరోపణ

దమ్ముంటే ఖర్గేను తప్పించి యువనేతకు పగ్గాలు ఇవ్వాలని సవాల్




## ‘హైకోర్టు తీర్పు సీఎం రేవంత్‌కు చెంప దెబ్బ’

# రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది... ఇక ఫలితాలపై దృష్టి సారించాలి: మంత్రి నారా లోకేశ్

- పునాదిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ
- మీకు మార్కులు రాకపోతే సీఎం నా మార్కులు తగ్గిస్తారని విద్యార్థులతో వ్యాఖ్య
- మౌలిక వసతులున్నా అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉండటంపై అసంతృప్తి
- విద్యా సంస్కరణలు పూర్తయ్యాయని, ఇక ఫలితాలపై దృష్టి పెట్టాలని ఆదేశం
- మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాకానుకలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్న వైనం




అమరావతి,: రాష్ట్రంలో విద్యా రంగంలో సంస్కరణల పర్వం ముగిసిందని, ఇకపై కేవలం ఫలితాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. విద్యార్థులకు మంచి మార్కులు రాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు తన పనితీరుకు మార్కులు తగ్గిస్తారని, కాబట్టి విద్యార్థులంతా బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఉత్సాహపరిచారు. సోమవారం కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి లోకేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలపై సుదీర్ఘంగా ఆరా తీశారు.



పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి తనిఖీలో భాగంగా మంత్రి లోకేశ్ నేరుగా పదో తరగతి ‘ఏ’ సెక్షన్ గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “గతేడాది ఈ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం కేవలం 67 శాతంగా ఉంది. ఇది రాష్ట్ర సగటు కంటే 11 శాతం తక్కువ. మీ సీనియర్ల కంటే మీరు బాగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్ అనేవి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశలు. నా జీవితంలో కూడా ఆ సమయంలోనే మార్పు వచ్చింది. ఇప్పుడు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మీ భవిష్యత్తు బంగారుమయమవుతుంది” అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

## కేసులు ఎత్తివేయకుంటే..
## - కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక

ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని సీజేపీ ఆరోపణ

ఢిల్లీ వెలుపల నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్

అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలన్న కాక్రోచ్ జనతా పార్టీ

హామీలు అమలు చేయకుంటే తదుపరి చర్యలు తప్పవని హెచ్చరిక

ఢిల్లీ,: నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాలపై తాము చేపట్టిన ఆందోళన విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం ఆరోపించింది. ఢిల్లీ వెలుపల నిరసనకారులపై నమోదు చేసిన




## చంద్రుడి గుంతల వెనుక అసలు కథ ఇదే..
## కొత్త అధ్యయనంలో ఆసక్తికర విషయాలు




చంద్రుడి గుంతలపై కొత్త అధ్యయనం

చాంగ్‌ఈ-6 నమూనాల విశ్లేషణ

గ్రహశకలాలు ఢీకొనడం క్రమంగా తగ్గినట్లు గుర్తింపు

‘లేట్ హెవీ బాంబార్డ్‌మెంట్’ సిద్ధాంతానికి సవాల్

చంద్రుణ్ని ‘టైమ్ క్యాప్సూల్’గా పేర్కొన్న శాస్త్రవేత్తలు

భూమిపై జీవం ఆవిర్భావంపై కొత్త ఆధారాలకు ఆశ

## లాఠీచార్జ్ ఎలా చేస్తారు?.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు




ఢిల్లీ: విద్యార్థుల ఆందోళనలు, పోలీసుల చర్యలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యార్థుల ఆందోళనలను

## సింగరేణిని కేసీఆర్ దారుణంగా మోసం చేశారు: కిషన్ రెడ్డి




- సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అన్న కిషన్ రెడ్డి
- నాలుగు రాష్ట్రాలతో పాటు ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా చేస్తోందని వెల్లడి
- కేసీఆర్ పాలనలో సింగరేణిని రాజకీయ వేదికగా మార్చేశారని మండిపాటు

హైదరాబాద్, : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి సంస్థను తీవ్రంగా మోసం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి దక్షిణాదిలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని, తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలతో పాటు ఎన్టీపీసీకి ఇది బొగ్గును సరఫరా చేస్తోందని గుర్తుచేశారు.

## సీఎం విజయ్ సర్కార్‌కు ఎదురుదెబ్బ.. కరూర్ బాధితుల నియామకాలు రద్దు




తొక్కిసలాట బాధితుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చే జీవోను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు

ఈ నియామకాలు రాజ్యాంగంలోని సమానత్వ, సమాన అవకాశాల హక్కులకు విరుద్ధమని వ్యాఖ్య

ప్రభుత్వ ఉద్యోగాలను విషాదాలకు పరిహారంగా ఇవ్వలేమన్న కోర్టు

# పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర అస్వస్థత..
# యశోదా ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్!



**యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డి**

**అరగంట పాటు ఆసుపత్రిలో గడిపిన వైద్యులు**

**మెదడు పనితీరు సాధారణ స్థితికి రావాల్సి ఉందన్న వైద్యులు**

హైదరాబాద్ : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురై సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. దాదాపు అర్ధగంట పాటు అక్కడే ఉండి వైద్యులను అడిగి సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం సుదర్శన్ రెడ్డికి అంతర్జాతీయ స్థాయి వైద్యం అందిస్తున్నామని, అవసరమైతే విదేశీ నిపుణుల సలహాలు కూడా తీసుకుంటున్నామని కేసీఆర్ కు వైద్యులు వివరించారు. ఆయన అవయవాలన్నీ సరిగ్గా పనిచేస్తున్నాయని, మెదడు పనితీరు సాధారణ స్థితికి రావలసి ఉందని, దీనిపై స్పష్టత రావడానికి మరో 48 గంటల సమయం పడుతుందని తెలిపారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఎంత ఖర్చయినా సరే మెరుగైన వైద్యం అందించి పూర్తి కోలుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. వైద్యుల కృషి, దైవానుగ్రహం, ప్రజల ప్రార్థనలతో ఆయన త్వరలోనే కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. “ఏం చేస్తారో ఏమో తెలీదు.. మా పెద్ది సుదర్శన్ రెడ్డిని మాత్రం కాపాడండి” అని వైద్యులకు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి కుప్పానికి, ఇప్పటి కుప్పానికి ఎంతో తేడా ఉంది: నారా భువనేశ్వరి




- కుప్పం పీఎంకే తాండాలో పర్యటించిన నారా భువనేశ్వరి
- మహిళలు ఏదైనా సాధించగలరని, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచన
- కుప్పంకు 30 పరిశ్రమలు తెచ్చి వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ
- కృష్ణా జలాలతో కుప్పం నీటి కష్టాలు తీర్చింది చంద్రబాబేనని వెల్లడి
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను విజయవంతంగా అమలు చేస్తోందని స్పష్టం

అమరావతి,: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కుప్పం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళుతోందని ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నారు. సోమవారం రామకుప్పం మండలం, పీఎంకే తాండాలో పర్యటించిన ఆమె, స్థానిక మహిళలతో ముఖాముఖి నిర్వహించారు.

## డీఎస్సీ ఆరోపణలపై జగన్‌తో బహిరంగ చర్చకు నేను సిద్ధం: మంత్రి నారా లోకేశ్




- వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్, భూకుంభకోణాలపైనా చర్చిద్దామని లోకేశ్ సవాల్
- జగన్‌కు ‘క్రెడిట్ చోర్ డిజార్డర్’ జబ్బు ఉందని ఎద్దేవా
- స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయమే లక్ష్యమన్న లోకేశ్
- కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేడర్‌కు పిలుపు

## వర్జీనియా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- సరాసరి ధర రూ.310 అమలు జరిగేలా చర్యలు చేపట్టాలి**

**- పొగాకు రైతులకు ధరల స్థిరీకరణ పథకం వర్తింప చేయాలి**




జంగారెడ్డిగూడెం, నేటి శుభోదయ ::: వర్జీనియా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, సరాసరి ధర రూ.310 అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని, పొగాకు రైతులకు ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింప చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం జంగారెడ్డిగూడెంలోని 18,32 పొగాకు బోర్డు వేలం కేంద్రాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వేలం కేంద్రాల పరిధిలోని పొగాకు రైతు సంఘాల ఆధ్వర్యంలో పొగాకు కొనుగోళ్లు పరిశీలించారు. ప్రస్తుతం పొగాకు ధరలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొగాకు రైతు సంఘాలతో సంయుక్త సమావేశం నిర్వహించారు. పొగాకు రైతులకు గిట్టుబాటు కల్పించాలని డిమాండ్ చేస్తూ వేలం కేంద్రాల ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కిలో వర్జీనియా పొగాకు అత్యధిక ధర రూ. 275 గాను,అత్యల్ప ధర రూ. 170 గా ఉందని చెప్పారు. ఎన్.ఎల్.ఎస్ ఏరియాలో 80 మిలియన్ల కిలోల పొగాకు ఉత్పత్తి కాగా ఇప్పటివరకు 30 మిలియన్ల కిలోల పొగాకు కొనుగోలు జరగాల్సి ఉండగా కేవలం 10 మిలియన్ల కిలోల పొగాకు మాత్రమే కొనుగోలు జరిగిందన్నారు. పొగాకు కొనుగోళ్లు చాలా ఆలస్యంగా నత్తనడకన సాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరాకు ఉత్పత్తి ఖర్చు కౌలుతో కలుపుకుని 3లక్షల 50 వేల రూపాయలకు పైగా ఉందని, రైతు ఉత్పత్తి ఖర్చు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని దీనితో పొగాకు రైతులు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలు ఇందుకు కారణంగా చెబుతున్నా రైతును ఆదుకునే చర్యలు ప్రభుత్వాలు చేపట్టకపోవడమే ఇందుకు కారణమని విమర్శించారు. పొగాకు కొనుగోలు కంపెనీలు సిండికేట్ గా మారి రైతులకు నష్టం కలిగిస్తున్నాయని, రైతును నిలువునా దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్న ఇంతవరకు సమస్యకు పరిష్కారాన్ని చూపలేదన్నారు. వర్జీనియా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సరాసరి ధర కిలోకు రూ.310 అమలు చేయాలని కోరారు. ధరల స్థిరీకరణ నిధి పథకం పొగాకు రైతులకు వర్తింపచేయాలన్నారు. పొగాకు బోర్డు నుండి పొగాకు కొనుగోలుకు రూ.1000 కోట్లు కేటాయించాలన్నారు. పొగాకు రైతులందరూ ఐక్యంగా గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 18,32 వేలం కేంద్రాల అధ్యక్షులు సత్రం వెంకట్రావు, పరిమి రాంబాబు, పొగాకు రైతు సంఘం నాయకులు ఎల్. సత్యనారాయణ, వామిశెట్టి హరిబాబు,బిక్కన వెంకటేశ్వరరావు, బిక్కిన వీరసత్యం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య, నాయకులు బోడిక రామచంద్రరావు,మాండ్రు సూర్యచంద్రం, కూచిపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## "శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీశ్రీశ్రీ కామాక్షి అమ్మవారిని దర్శించుకున్న తాడేపల్లిగూడెం వైసిపి ఇన్చార్జ్ వడ్డీ రఘురామ నాయుడు"



పెంటపాడు జులై 27 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::::: పెంటపాడు కోనేరు చెరువు గట్టుపై వేంచేసియున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ శ్రీ శ్రీ కామాక్షి అమ్మవారిని ఈరోజు తాడేపల్లిగూడెం వైసీపీ ఇన్చార్జ్ వడ్డు రఘురామనాయుడు దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం నా పూర్వజన్మ సుకృతమైందని ఇది అమ్మవారి కల్పించిన అవకాశమని అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కంచి కామాక్షి అమ్మవారి ఆలయం వద్ద ఈరోజు భారీ అన్న సమారాధన జరగనుందని అమ్మవారికి కావలసిన నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కొమ్మోజు బుచ్చిబాబు మాట్లాడుతూ ఆలయమునకు చాలా చరిత్ర ఉందని ఆలయాన్ని దర్శించుకుంటే అనుకున్నవన్నీ నెరవేరతాయని ఆయన అన్నారు. ఆలయమునకు నా సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని నా వంతు గుడికి కావలసిన సహాయం చేస్తానని రఘురోమ నాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల వైసీపీ మండల అధ్యక్షులు కైగాల శ్రీనివాస్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్రెల శ్రీనివాస్, తాడేపల్లిగూడెం రూరల్ అధ్యక్షులు చిట్టూరి బాపన్న, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, పెంటపాడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొవ్వూరు ప్రసాద్ రెడ్డి, మాజీ పంచాయితీ వార్డు మెంబర్ మారంపూడి ఏసుదాస్, కర్రీ పృథ్వీ కుమార్ రెడ్డి, ఉండ్రాజవరపు రాజు, దూలపల్లి నేతి బాబు, యందం గాంధీ, మొఖమట్ల శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ ఆలయ కమిటీ సభ్యులు రావిపాడు సత్యనారాయణ, బొంతెన బ్రహ్మాజీ, బొద్దురి పాపారావు బ్రదర్స్ ,ఎర్రోజు సుబ్రహ్మణ్యం మరియు వైసీపీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నంద్యాలలో కొత్త ఈ ఎస్ ఐ సి బ్రాంచ్ కార్యాలయం ఏర్పాటు కు అనుమతి ఇచ్చిన భారత ప్రభుత్వం కు ధన్యవాదములు

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**




నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా కేంద్రం లో,జూన్ 2026లో కొత్త ఈఎస్ఐసి బ్రాంచ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినందుకు భారత ప్రభుత్వం కు ధన్యవాదములు తెలుపుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.సోమవారం లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జీ రో అవర్ లో మాట్లాడుతూ ఇది స్వాగతించదగిన చర్య అని, దీనివల్ల నంద్యాల జిల్లాలోని కార్మికులకు ఈఎస్ఐ సేవలు, ప్రయోజనాలు మరింత అందుబాటులోకి వస్తాయన్నారు. అయితే ఇప్పటివరకు బ్రాంచ్ కార్యాలయానికి ఎటువంటి రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదని, కార్యాలయం పూర్తి సామర్థ్యంతో పనిచేయడానికి వీలుగా, మంజూరైన సిబ్బందిని ఎప్పటిలోగా నియమిస్తారో వివరించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ తరువాత, నంద్యాలతో సహా కొత్తగా ఏర్పడిన అనేక జిల్లాలలో ఇప్పటికీ ప్రత్యేక ఈపీఎఫ్ఓ జిల్లా కార్యాలయాలు లేవని, దీనివల్ల ప్రావిడెంట్ ఫండ్ సంబంధిత సేవల కోసం కార్యకర్తలు కర్నూలు వంటి పాత జిల్లాలకు ప్రయాణించవలసి వస్తోందని. నంద్యాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర కొత్తగా ఏర్పడిన జిల్లాలలో ప్రత్యేక ఈపీఎఫ్ఓ జిల్లా కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదన ఉందా, ఒకవేళ ఉంటే ఎప్పటిలోగా అమలు చేస్తారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు.ఈఎస్ఐసి వారి సొంత నిబంధనల ప్రకారం, వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్‌లను 21 నుండి 30 రోజుల కాలపరిమితిలోగా పరిష్కరించాలని అయితే, నా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం నుండి అందిన వివిధ స్థానిక నివేదికల ప్రకారం, ఆచరణలో బీమాదారులకు వారి రీయింబర్స్‌మెంట్ అందడానికి 6 నుండి 8 నెలల సమయం పడుతోందని. దీనివల్ల తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. నెలకు కేవలం 21,000 రూపాయలు లేదా అంతకంటే తక్కువ సంపాదించే ఒక బీమాదారుడు అత్యవసర వైద్య చికిత్స కోసం తరచుగా 2 నుండి 5 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది, రీయింబర్స్‌మెంట్ లేకుండా నెలల తరబడి అటువంటి ఖర్చులను భరించగలరని వారి నుండి ఆశించలేమన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాయలసీమలో సుమారు 275 ప్రాజెక్టుల కింద దాదాపు 4.58 లక్షల కోట్ల రూపాయల ప్రతిపాదిత పెట్టుబడులను ఆకర్షించిందని. పునరుత్పాదక ఇంధనం, తయారీ, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్, వస్త్ర పరిశ్రమ వంటి రంగాలలో వీటి ద్వారా సుమారు 3.57 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయని అంచనా. చారిత్రాత్మకంగా పారిశ్రామికీకరణలో వెనుకబడిన ఈ ప్రాంతానికి ఇది ఒక పరివర్తనాత్మక అవకాశమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ ప్రాజెక్టులు అమలు జరుగుతున్న క్రమంలో, చట్టపరమైన నిబంధనలు ఉన్నప్పటికీ, చాలా మంది కాంట్రాక్ట్, వలస కార్మికులు ఈఎస్ఐ, ఈపిఎఫ్ వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలను పొందడంలో జాప్యాన్ని ఎదుర్కొంటున్నారని ఇటీవలి కార్మిక వివాదాలు వెలుగులోకి తెచ్చాయని ప్రధాన పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం కాంట్రాక్టర్లు ధృవీకరించబడిన ఈపిఎఫ్ఓ, ఈఎస్ఐసి నిబంధనలను పాటిస్తున్నారని ఆవర్తన ఆడిట్‌లు, సమ్మతి తనిఖీల ద్వారా తప్పనిసరి చేసి, అమలును బలోపేతం చేయడాన్ని కేంద్ర కార్మిక శాఖ మంత్రి గారు పరిశీలిస్తారా అన్నారు. కార్మికులు ఉద్యోగంలో చేరిన మొదటి నుంచే వారి చట్టబద్ధమైన సామాజిక భద్రతను పొందుతారని పార్లమెంట్ దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెచ్చారు.

## "పలువురు వైసీపీ కార్యకర్తలను పరామర్శించిన వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురామ నాయుడు".



తాడేపల్లిగూడెం జులై 27 (అవినాష్ మారంపూడి నేటి శుభోదయ)::::: తాడేపల్లిగూడెం రూరల్ మండలం అనారోగ్యం గా ఉన్న పలువురు వైసీపీ కార్యకర్తలను సోమవారం వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘు రామనాయుడు పరామర్శించారు. ముందుగా ఆరుగొలను గ్రామానికి చెందిన పిట్టా అశోక్ తండ్రి ఏడుకొండలు ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషయం తెలిసి రఘురామ నాయుడు వారి కుటుంబానికి వెళ్లి అశోక్ ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జగన్నాధపురం గ్రామానికి చెందిన గెడ్డం వెంకటేశ్వరరావు కుమారుడు సునీల్ అనారోగ్యం పాలైనారు. వారి కుటుంబాన్ని వెళ్లి పరామర్శించి, ధైర్యం చెప్పి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి వైద్య ఖర్చులు నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అనంతరం మాధవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు తమ్మిశెట్టి చుక్కయ్య కాలికి గాయమైందని తెలుసుకొని ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. సీనియర్ నాయకుడు మాధవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు గోపిశెట్టి దొరబాబు కాలికి గాయమైంది అని తెలుసుకొని ఆయన పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఉప్పరగూడెం గ్రామానికి చెందిన రాపాక సూర్యారావు అకాల మరణం చెందారు అని తెలిసి కుటుంబానికి వెళ్లి ధైర్యం చెప్పి ఓదార్చారు. అనంతరం మోదుగుంట గ్రామానికి చెందిన జంగం శేఖర్ బాబు అనారోగ్యం ఓడ్డిందారని తెలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు అదే గ్రామానికి చెందిన ఆయన పత్తి గోపాలరావు అనారోగ్యం చెందారని తెలిసి వారి కుటుంబానికి వెళ్లి ధైర్యం చెప్పారు. అనంతరం జగన్నాధపురం చెందిన మండల పరిస్థితి అధ్యక్షురాలు పొనుకుమాటి శేషులత ఇటీవల హెల్త్ ఇష్యూ రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. జగన్నాధపురం గ్రామానికి చెందిన మార్లపూడి సురేష్ మరణించారు ఈ విషయం తెలుసుకుని ఆయన కుటుంబానికి వెళ్లి పరామర్శ ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా రఘురామ నాయుడు మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో వైసిపి ఉప్పెన కెరటంలా ముందుకు దూసుకొని వస్తుందని ఆయన జోష్యం చెప్పారు. 2029లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వైసీపీ టౌన్ అధ్యక్షులు గొర్రెల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు చిట్టూరి బాపన్న, మాకినీడి సతీష్, రాజమహేంద్రవరపు లక్ష్మణరావు ఆయా గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కె.పెంటపాడు ఇందిరా కాలనీవాసుల ధర్నా"




పెంటపాడు జులై 27 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::పెంటపాడు మండలం కె. పెంటపాడు గ్రామంలో ఇందిరా కాలనీ లో మరుగుదొడ్లను దౌర్జన్యంగా పడగొట్టారని వాటిని వెంటనే పునర్నిర్మించాలని కోరుతూ కాలనీ కి చెందిన మహిళలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఉన్న ఈ మరుగుదొడ్లను తొలగించడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దౌర్జన్యంగా తొలగించిన వ్యక్తి వెంటనే వాటిని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంధం సతీష్, మాజీ సర్పంచ్ పీతల సత్యనారాయణ తదితరులు ధర్నా చేస్తున్న కాలనీవాసులకు మద్దతు పలికారు.సామాజిక మరుగుదొడ్లను వెంటనే పునర్ నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## యువత మత్తు పదార్ధాలకు బానిస కావద్దు, భవిష్యత్ ని తీర్చిదిద్దుకోవాలి

**- సోములగూడెం ఆశ్రమ బాలికల పుడ్ పాయిజన్ విషయం పై బాధితులపై చర్యలు తీసుకోవాలని సూచన- దళిత కుటుంబ సభ్యులలో ప్రతీ ఒక్కరు తమ పిల్లలను చదివించాలి - చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మెల్లం నాగేంద్ర, ఇంటి సుదర్శన్ కుమార్**



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిన్న జరిగిన మండల కమిటీ సమావేశంలో కుటుంబ సభ్యులు వారి యొక్క పిల్లల చదువుల పట్ల మంచి శ్రద్ధ చూపాలని, చదువుకునే విద్యార్థులు ఎవరు కూడా చదువులు మానేసి ఇళ్లల్లో ఉండకుండా జాగర్త వహించాలని,ప్రతి ఒక్క విద్యార్థులు ఉన్నత చదువుల పట్ల శ్రద్ధ చూపాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రాజ్యాంగం యొక్క స్ఫూర్తితో ప్రతి ఒక్కరిని ముందుకు నడిపించాలని, సంఘము యొక్క అధ్యక్షులు మెల్లెం నాగేంద్ర సూచించారు. అదేవిధంగా మన పిల్లలు ఎవరూ కూడా ఈ ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి మత్తుకు బానిసలు కాకుండా తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని తెలిపారు. అనంతరం మండల కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమారు మాట్లాడుతూ సంఘంలో ఉన్న కమిటీ సభ్యులు సంఘం పట్ల బాధ్యత కలిగి చిత్తశుద్ధితో పనిచేయాలని మరియు రాబోయే కాలంలో ఈ సంఘాన్ని మరింత బలోపేతం చెయ్యాలని, దీనిని రాబోయే రోజుల్లో మరింత ముందుకు అభివృద్ధికరంగా నడిపించాలని కోరారు. అంతేకాకుండా విఆర్.పురం మండలంలోని సోములగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో గత రోజుల క్రితం జరిగిన ఫుడ్ పాయిజన్ వల్ల పిల్లలకు అస్వస్థత గురి కావడం చాలా బాధాకరమని, కలిగించిందని,ఆశ్రమ స్కూల్లో పనిచేస్తున్న ప్రతి ఒక సిబ్బంది పిల్లల పట్ల వారి యొక్క వసతులు పట్ల మరింత శ్రద్ధ వహించాలని కోరడమైనది. దీని విషయమై రాష్ట్ర ప్రభుత్వము ఉన్నత అధికారులకు ఏమి జరుగుతుందోనని ఎప్పటికప్పుడు ఈ మండలాల్లో ప్రతి సంక్షేమ హాస్టల్ విషయమై పర్యవేక్షణ అధికారులను నియమించాలని,ప్రతి విద్యార్థుల యొక్క చదువుల విషయంలో ఆహార విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, అంతేకాకుండా ఈ హాస్టల్స్ విషయమై పర్యవేక్షణ కమిటీని దానికి సంబంధించిన అధికారులను తక్షణమే నియమించి వారి యొక్క మంచి చెడ్డల గురించి పట్టించుకోవాలని, ఇక ముందు ముందు ఇటువంటి అనర్ధాలు మరొకసారి పునరావృతశీ కాకుండా పై ఉన్నత అధికారులు చూడాలని, ప్రతి సంక్షేమ హాస్టల్ చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేలా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని చింతూరు దళిత సంక్షేమ సంఘం మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుబ్బల ఆనంద్,పత్రా జీవరత్నం,పల్లంటి ప్రసాదు, సత్యేంద్ర కుమార్, సురేష్, బాబు జాను, మరియు అధ్యక్షులు మెల్లం నాగేంద్ర,సంఘ ప్రధాన కార్యదర్శిలు ఇంటి సుదర్శన్ కుమార్ తదితరులు. పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి వేడుకలు



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జులై 27; నేటి శుభోదయ :మాజీ రాష్ట్రపతి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషా వలి ఆధ్వర్యంలో గ్రంధాలయం ఎదురుగా ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ గాదే రామకృష్ణారావు, రోటరీ క్లబ్ చైర్మన్ పఠాన్ నాగూర్ వలి మాస్టర్ అధ్యక్షులు పాషావలి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన రిటైర్డ్ డిప్యూటీ డిఇఓ గాదే రామకృష్ణారావు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ జలీల్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పటాన్ నాగూర్ వలి మాట్లాడుతూ కలాం తను చిన్నప్పుడు పడినటువంటి కష్టాలు భారతదేశ ప్రజలు పడకూడదని తను వివాహం కూడా చేసుకోకుండా దేశ ప్రజలే తన కుటుంబమని తాను కన్న కలలను నిజం చేసుకోటానికి కృషిచేసి పేపర్ బాయ్ నుంచి ఒక రాష్ట్రపతిగా సైంటిస్ట్ గా ఎదిగి మరణించే వరకు యువతను చైతన్య పరుస్తూ అనేక స్వదేశీయ క్షిపణులు అనవస్త్రాలు దేశానికి అందించి ప్రపంచంలోని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన గొప్ప దేశభక్తుడు కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు మేడం శివ నాగేశ్వరావు ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మస్తాన్వలి చాకలి ఐలమ్మ శివ సమితి అధ్యక్షులు మన్నెం పాండురంగరావు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు అంజిబాబు శంకర్, ఆచారి, ప్రతిభా కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం దివ్యాంగులకు పండ్లు అందజేయడం జరిగినది అనంతరం నడవలేని రేగులవరం తండాకు చెందిన బాబురావు నాయక్ కు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూర్ వలి మాస్టర్ వీల్ చైర్ అందజేయడం జరిగినది

## అనంతపురానికి ఎయిర్‌పోర్టు అవసరం..

**పునఃసర్వేతో మార్గం చూపండి ఉద్యాన పంటల కార్గోకు అనంతలో ఎయిర్‌పోర్టు కీలకంఅనంతపురం అభివృద్ధికి మరో కీలక అడుగు... ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిని కలిసిన సందర్భంగా..**



అనంత పురం బ్యూరో జూలై 27 నేటి శుభోదయ :న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కలవడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు ప్రతిపాదనపై సమగ్రంగా చర్చించాను.అనంతపురం జిల్లా దేశంలోనే ఉద్యాన పంటల సాగులో అగ్రగామిగా నిలుస్తున్న నేపథ్యంలో, ఇక్కడ ఎయిర్‌పోర్టు ఏర్పాటు ద్వారా హార్టికల్చర్ కార్గోకు విస్తృత అవకాశాలు ఏర్పడి, రైతులు తమ ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు వేగంగా ఎగుమతి చేసే అవకాశం కలుగుతుందని వివరించాను.దీంతో రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరలు లభించి వారి ఆదాయం పెరుగుతుందని తెలియజేశాము.గతంలో నిర్వహించిన సర్వే నేపథ్యంలో, వన్‌సైడ్ ల్యాండింగ్ విధానంతో కూడేరు ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను మరోసారి సమగ్రంగా పరిశీలించాలని కోరాము. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసే లక్ష్యానికి అనంతపురం ఎయిర్‌పోర్టు కీలక మౌలిక వసతిగా నిలుస్తుందని వివరించాము.మా విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సంబంధిత అధికారులను మరోసారి సమగ్ర సర్వే నిర్వహించి 30 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించడం హర్షణీయం.అనంతపురం అభివృద్ధి, రైతుల ప్రగతి, రాయలసీమ భవిష్యత్తు కోసం మా ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## పర్యాటకాభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

**విజయపురిసౌత్ లో ఇంటింటికీ తెలుగుదేశం..!**

**ముఖ్యఅతిథిగా గౌతమ్ జూలకంటి..!**



మాచర్ల మండలం: ఆర్ సి ఇన్చార్జి జులై 27; నేటి శుభోదయ:విజయపురిసౌత్ పర్యాటక అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి యువ నాయకులు గౌతమ్ జూలకంటి ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అందించిన సంక్షేమం,సాధించిన ప్రగతిపై ప్రజలకు వివరించేందుకు అధినేత చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని విజయపురిసౌత్ నందు ఇంటింటికి తెలుగుదేశం, ప్రతి ఇంటికి జూలకంటి కార్యక్రమాన్ని యువ నాయకులు గౌతమ్ చేపట్టారు. ముందుగా అంబేద్కర్ సెంటర్ నందు ఉన్న శ్రీ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రచారాన్ని ప్రారంభించారు.అశేషంగా తరలివచ్చిన ప్రజలు, కూటమి పార్టీల తో కలిసి ఫిల్టర్ ఆఫీస్ లైన్, తండాలో పర్యటించి, ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి పనులను, అందించిన సంక్షేమాన్ని వివరించారు. సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రి లైన్ నందు తిరిగి ప్రచారాన్ని ప్రారంభించి, స్థానికులకు ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించారు. గ్రామంలో దాదాపు రూ. 7 కోట్ల మేర జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షులు వీరాస్వామి, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, బొబ్బిలి చంద్రశేఖర రావు, రామచంద్ నాయక్, సుధాకర్ రెడ్డి, రామిశెట్టి సైదారావు, రావుల శ్రీనివాసరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే 'బత్తుల' ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కు అందజేత..!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఇటీవల తీవ్ర ప్రమాదానికి గురై చికిత్స చేయించుకున్న రాజానగరం(మ) గ్రామానికి చెందిన..... కంచుపట్ల హర్ష వెంకట సుబ్రహ్మణ్యంకు ఆర్థిక చేయూతగా రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక సిఫార్సు మేరకు వచ్చిన రూ. 2,16,737.లు సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కును సోమవారం వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజానగరం మండలం జనసేన పార్టీ కన్వీనర్ వేగిశెట్టి రాజు, కానవరం, రామకృష్ణ పరపతి సంఘం సొసైటీ చైర్మన్ నాతిపాం దొరబాబు, ఏ.ఎం.సి. డైరెక్టర్ శ్రీమతి సైతిని లక్ష్మి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, గుల్లింకల లోవరాజు, సైతిని చెల్లారావు, పుణ్యక్షేత్రం పండు పాల్గొన్నారు.

## నాయకుడు నిస్వార్ధంగా నిష్పక్ష పాతంగా నిర్భయంగా పనిచేస్తే ఎటువంటి ఫలితాలనైనా సాధించవచ్చు

**-ఏ. పి. జి. ఈ. ఏ మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి**




విజయవాడ, జులై 27 ( అజయ్ నారగాని,- నేటి శుభోదయ ) ఒక నాయకుడు నిస్వార్ధంగా నిష్పక్షపాతంగా నిర్భయంగా పనిచేస్తే ఎటువంటి ఫలితాలు సాధించవచ్చో తమ విజయం తెలియచేసిందని ఏ. పి. జి. ఈ. ఎ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 13 సంవత్సరాలుగా జూనియర్ లెక్చరర్స్ గా పని చేస్తూ డిగ్రీ లెక్చరర్స్ గా పదోన్నతులు సాధించడానికి ఒక సంఘంగా ఏర్పడి మూడున్నర సంవత్సరాలుగా పోరాడుతున్న తమ కృషికి ఫలితం లభించలేదని ఏపీ జి ఇ ఏ సంఘ నాయకులు కె.ఆర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో తమ సమస్యకు పరిష్కారమైందనే సంతోషంతో డిగ్రీ లెక్చరర్స్ సంఘం సమావేశమై కృతజ్ఞతాభినందనలు తెలియజేసుకున్నామని అన్నారు. డిగ్రీ లెక్చరర్ డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా పదవులకు నోచుకోక , ఎన్నో కష్టనష్టాలు కోర్చి సెక్రటేరియట్, కమిషనరేట్ చుట్టూ తిరిగినా తమ సమస్యకు పరిష్కారం లభించలేదని అన్ని సంఘాల సహకారం తీసుకుని కోర్టు కేసు కూడా వేసి పోరాటం జరిపామని కాని పరిష్కారం లభించలేదు. తమ సమస్య గురించి కమిషనరేట్ లో వివరంగా చర్చించి తమ పదోన్నతికి నిస్వార్ధంగా కృషిచేసిన సూర్యనారాయణకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు . జూజోన్ - 2 నుండి డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ తమ సమస్యను వారి సమస్యగా భావించి తమకు పరిష్కారం చూపించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు . జోన్ - 3 అధ్యక్షురాలు డాక్టర్ రెడ్డి నీలవేణి మాట్లాడుతూ జగతికి వెలుగుని ప్రసాదించే సూర్యుడు వలే తమ ప్రమోషన్ల పైన కమ్ముకున్న చీకట్లను తొలగించి తమ జీవితాల్లో కాంతి నింద పినట్టు హర్షం వ్యక్తం చేశారు. సుధాకర్, సురేష్, వెంకన్న తదితర అధ్యాపకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు తమకు ప్రమోషన్ లు వేగంగా జరిపిన భరత్ గుప్తాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

**- లక్షలాది సంతకాలతో కూడిన పెన్ డ్రైవ్ లను కలెక్టర్ కు అందజేత**

**- రాష్ట్రపతి ప్రధాని గవర్నర్ ముఖ్యమంత్రిలకు పంపాలని విజ్ఞప్తి**




ఒంగోలు, నేటి శుభోదయ ::: గో మాతను జాతీయ ప్రాణిగా చేయాలని కోరుతూ హిందూ సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ మరియు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి కి లక్షలాది సంతకాలు కలిగిన పెన్ డ్రైవ్ మరియు వినతిపత్రం సమర్పించారు. గో సమ్మాన్ అభియాన్లో భాగముగా విశ్వహిందూ పరిషత్ కార్యాలయం అయోధ్య భవనం వద్ద నుండి గోమాత తో కూడి విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు మార్వాడి సోదరులతో కలిసి గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ నినాదాలు చేస్తూ ర్యాలీగా ప్రకాశం భవన్ లో జిల్లా కలెక్టర్ ను కలసి పెన్ డ్రైవ్ మరియు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత విశేష సంపర్క కో కన్వీనర్ ఇనమనమెల్లూరి సీతారామయ్యా మాట్లాడుతూ గోమాతని జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ప్రతి జిల్లాలో కలెక్టర్ ద్వారా గౌరవ రాష్ట్రపతి ప్రధానులకు వినతి పత్రాలు సమర్పించామని దానికి కొనసాగింపుగా వేలాదిమంది దేశ ప్రజల సంతకాలతో కూడిన పెన్ డ్రైవ్ లను జిల్లా కలెక్టర్ కి ఇచ్చామని వారు హిందూ బంధువుల ఆకాంక్షను సంబంధిత రాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రి, గవర్నర్లకు పంపుతామని తెలిపారన్నారు, గోమాత రక్షణ కు చట్టాలు ఎన్నో ఉన్నా అవి నామమాత్రంగానే ఉన్నాయని, రోజు వందలాది గోవులను కబేళాలకు తరలిస్తున్నారని వాని రక్షణకు జాతీయ ప్రాణిగా ప్రకటించడమే ముఖ్య రక్షణ చర్య అని తెలిపారు. సనాతన సాధు పరిషత్ జాతీయ అధ్యక్షులు, హిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ త్రిపుర భైరవేశ్వరానంద స్వామి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని, హిందువుల మనోభావాలను గుర్తిస్తూ గోమాతను రక్షించడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు.ర్యాలీలో సంతోష్, నారాయణ సింగ్, అనిల్ కుమార్, సురేష్ కుమార్, అమీరా రామ్, మోహన్లాల్, కళ్యాణ్, భరత్ సింగ్, రాజు సింగ్, రమేష్, మధు సింగ్, సుజరం, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తునుగుంట మల్లికార్జునరావు, సనాతన సాధు సంత్ పరిషత్ జాతీయ అధ్యక్షులు త్రిపుర భైరవేశ్వరానంద స్వామి, శుభోదయానంద స్వామి, విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత విశేష సంపర్క కో కన్వీనర్ ఇనమనమెల్లూరి సీతారామయ్య, వేమూరి చక్రధర పెరుమాళ్ళు, నేరెళ్ల శ్రీనివాసరావు, సుంకు రఘు, ప్రచార ప్రముఖ్ రాధా రమణ గుప్తా జంధ్యం, ధనిశెట్టి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న తుల్జాపూర్ స్వప్న



అనంత పురం బ్యూరో జూలై 27 నేటి శుభోదయ :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు, ఈరోజు నుండి 45 రోజులపాటు రాష్ట్రమంతటా కూడా రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం పేరుతో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభమైంది. ఈ రోజు కార్యక్రమంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో పాపంపేట నందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నతుల్జాపూర్ స్వప్న, చైర్పర్సన్ ఆంధ్రప్రదేశ్ విరసేవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...కూటమి ప్రభుత్వం రెండేళ్ల అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వ పనితీరును వివరించి ఇంటింటికి వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నాము. ఈ కార్యక్రమము నందు యూనిట్ ఇంచార్జ్ ముత్యాల సాంబశివుడు, బి ఎల్ ఏ లు శివకుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, తిమ్మప్ప, వై.రవి, డివిజన్ ప్రజలు శివకోటి, రాంభూపాల్, శివారెడ్డి, బొబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## "పలువురి వైసిపి కార్యకర్తలను పరామర్శించిన కొట్టు"



తాడేపల్లిగూడెం జులై 27 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: తాడేపల్లిగూడెం రూరల్ మండలం పలు గ్రామాలలో అనారోగ్యంగా ఉన్న పలువురు వైసిపి కార్యకర్తలను మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ సోమవారం పరామర్శించారు. ముందుగా కొమ్ముగూడెం గ్రామానికి చెందిన కుసులూరి రాంబాబు అనారోగ్యం గా ఉండటం వలన ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాధవరం గ్రామానికి చెందిన వేంపల్లి జగన్నాథం (హెడ్ కానిస్టేబుల్) రెండు రోజుల క్రితం కంటికి ఆపరేషన్ చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాధవరం గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు తమ్మిశెట్టి ఆదినారాయణ (చుక్కయ్య) కొన్ని రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ జరిగి హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెదతాడేపల్లి గ్రామానికి చెందిన చిట్టూరి సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య విషయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాధవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు గంధం బసవయ్య తల్లి గంధం సీతామహాలక్ష్మి అనారోగ్యం కారణంచే ఇటువలె మృతి చెందారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, జద్దు హరిబాబు, అడ్వకేట్ గాజుల గోపికృష్ణ, వెలిశెట్టి నరేంద్ర, ఎంపీటీసీ సభ్యులు రామకృష్ణ, సిర్రాపు శాంత కుమార్ మరియు ఆయా గ్రామాల వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 'గోవధ, గోవుల అక్రమ రవాణా అరికట్టాలి'

**ఇందుకోసం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి..- గో రక్షకులపై అక్రమ కేసులు నమోదు కాకుండా చూడాలి -జిల్లా ఎస్పీకి 'జనతా వారధి' బృందం వినతి..**



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);గోవధ, గోవుల అక్రమ రవాణాను సమర్ధవంతంగా అరికట్టి, చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని జిల్లాఎస్పీకి బిజెపి జనతా వారధి బృందం విజ్ఞప్తి చేసింది. ఈమేరకు తూర్పుగోదావరి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర. జనతా వారధి కో కన్వీనర్ బండి సత్య ప్రసాద్. యానాపు ఏసు. స్వామి సూర్య కిరణ్. మీనాక్షి. శేషాద్రి రవిశంకర్. తదితరులు సోమవారం జిల్లా ఎస్పీని కల్సి వినతి పత్రం సమర్పించారు. బిజెపి జిల్లా కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమానికి గోవధ, గోవుల అక్రమ రవాణాకు సంబంధించి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయని వారు ప్రస్తావించారు. గోవధ, గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సున్నిత ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని వారు కోరారు. గోవుల అక్రమ రవాణాకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును అత్యవసరంగా స్వీకరించి వెంటనే స్పందించాలని, చట్టవిరుద్ధ రవాణా నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన కేసులు నమోదు చేయాలని కోరారు. పశువుల రవాణాకు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర చట్టాలను అన్ని పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించాలని, గో రక్షణ పేరుతో హింస, చట్టవ్యతిరేక చర్యలు జరగకుండా చూడడంతో పాటు, చట్టబద్ధంగా సమాచారం ఇచ్చిన వారిపై అనవసరంగా కేసులు నమోదు చేయకుండా నిష్పాక్షిక విచారణ చేపట్టాలని కోరారు. పశుసంవర్ధక శాఖ, రవాణా శాఖ, స్థానిక పరిపాలనతో సమన్వయం చేసుకొని సంయుక్త తనిఖీలు నిర్వహించాలని, స్వాధీనం చేసుకున్న గోవులను గుర్తింపు పొందిన గోశాలలకు అప్పగించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, అక్రమ గో రవాణాకు పాల్పడే ముఠాలపై సమాచార సేకరణ చేసి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గోవధ, జంతు హింస, అక్రమ రవాణాపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. లేని పక్షంలో ప్రజా మద్దతుతో ఉద్యమకార్యాచరణ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ద్యార్థిని శివాని ఆత్మహత్య పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దిగ్భ్రాంతి





ఢిల్లీ, ఏలూరు, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లా ఈర్లపల్లికి చెందిన 10వ తరగతి విద్యార్థిని ముర్రం శివాని ఆత్మహత్య పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్త చేశారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అక్కడి నుంచే మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. జూలై 24న రంపచోడవరంలో జరిగిన మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ధైర్యంగా మాట్లాడి తన ప్రసంగంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లతో సహా సభలో అందరిని ఆకట్టుకున్న శివాని ఆత్మహత్య చేసుకున్న వార్త తనను ఎంతో ఆవేదనకు గురిచేసిందని ఎంపీ పేర్కొన్నారు. జీవితం ఎంతో విలువైనదని, ఎన్ని సమస్యలు, కష్టాలు వచ్చినా విద్యార్థులు, యువత ధైర్యంగా నిలబడాలని, ఒత్తిడికి, నిరాశ, నిస్పృహలకులోనై ప్రాణాలు తీసుకోరాదని ఎంపీ కోరారు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుందన్న ఎంపీ, విద్యార్థి దశ నుంచే పిల్లల్లో మనో ధైర్యం పెరిగేలా కృషి చేయాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కోరారు. శివాని ఆత్మహత్యకు కుటుంబ సమస్యలే కారణమని వార్తలు వచ్చినప్పటికీ, సమగ్రంగా దర్యాప్తు చేయాలని పోలీసులను కోరినట్లు ఎంపీ తన ప్రకటనలో తెలిపారు.

## "జర్నలిస్టు ఆత్మహత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు"



తాడేపల్లిగూడెం జూలై 27 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::: జిల్లాలో సంచలనం కలిగించిన జర్నలిస్టు ఉర్ల బాలకృష్ణ వర్ధన్ వయస్సు (36) ఆత్మహత్య కేసులో నిందితులు తమ్మిశెట్టి రంగ సురేష్, దేవా వెంకట శివ లను ఆదివారం అరెస్టు చేశామని డి.ఎస్.పి. యు. రవిచంద్ర తెలిపారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పీ ఈ విషయాన్ని వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఒక ప్రైవేటు మీడియా సంస్థలో జర్నలిస్టుగా పనిచేస్తున్న ఉర్ల బాలకృష్ణ వర్ధన్ స్వగృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన విషయం తెలిసిందే.తన కుమారుడిని ఒక మీడియా సంస్థ నిర్వాహకులు సురేష్, శివ లు వివిధ రకాలుగా వేధింపులకు గురి చేశారని, వారి వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని వర్ధన్ తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు.తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసముంటున్న ప్రైవేట్ మీడియా ఉద్యోగి ఉర్ల బాలకృష్ణ వర్ధన్ ఈ నెల 25న ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.ఆత్మహత్యకు ముందు తాను పనిచేసిన రచ్చ మీడియా సంస్థలో యాజమాన్య నిర్వహణ బాధ్యతలు చూసే సురేష్, శివ అనే ఇద్దరు వ్యక్తుల వేధింపులే తన మరణానికి కారణమని మృతుడు సెల్ఫీ వీడియోలో పేర్కొన్నట్లు డి. ఎస్. పి. తెలిపారు.మృతుడి తండ్రి లక్ష్మీనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అన్నారు.ఆర్థికంగా వేధింపు లు,కులం పేరుతో దూషించటం తదితర అభియోగాలతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఆదివారం ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు.కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి. మీడియా సమావేశంలో పట్టణ సి, ఐ. ఆది ప్రసాద్,ఎస్ఐ.లు బాదం శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు. నిందితులిద్దరిని సోమవారం తాడేపల్లిగూడెం కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు టీడీపీ ఇంటింట ప్రచారం



చింతూరు,నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో చింతూరు మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ , రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు , రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు టీడీపీ చింతూరు మండల అధ్యక్షులు ఎం.డి. జమాల్ ఖాన్ తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సేవలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని జమాల్ ఖాన్ సూచించారు.ఈ సమావేశంలో కూటమి మాజీ మండల అధ్యక్షులు ఇళ్ళ చిన్నారెడ్డి,కార్యదర్శి వెంకటేశ్వర్లు,క్లస్టర్ ఇంచార్జ్ నరసింహారావు నాయకులు తీగల కవిత, సతీష్, నాగేశ్వరావు, చిట్టిబాబు, లక్ష్మయ్య, కట్ట శంకర్, సత్యవతి, ముత్యాల శ్రీరామ్, రామారావు, కుంజా బాలకృష్ణ, సావిత్రి, మంగవేణి, సోడే శ్రీను, శీలం తమ్మయ్య, సత్యనారాయణ, తుర్రం చిన్న ముత్తయ్య, దుర్గారావు, లక్ష్మణ్, సాల్మన్ రాజు, సతీష్, మండల కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామరాజు పేటలో 1900మంది మహిళలకు ఉచిత పట్టుచీరలు పంపిణీ చేసిన రామసేన అధ్యక్షులు 'కంబాల'..!!




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);గోకవరం మండలం కామరాజు పేట గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కంబాల కానుక వనితల వేడుక పట్టుచీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు గ్రామ మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత అభిమానులు ఘన స్వాగతం పలికి, పూలమాలతో సత్కరించారు. గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో మహిళల నుంచి విశేషా స్పందన లభించింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో అందరూ కలిసి కట్టుగా జీవిస్తూ, మన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. అనంతరం 1,900 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న ఇంద్రకీలాద్రి



విజయవాడ, జూలై 27 (నేటి శుభోదయ):-శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రికి ఆషాఢ సారె 13వ రోజు సోమవారంతో పాటు,శాకంభరి ఉత్సవాలు సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తులతో రద్దీ విపరీతంగా పెరిగింది.సాయంత్రం 4 గంటల వరకు 27 సారె బృందాలు రాగా, 14756 మంది భక్తులు సారె సమర్పించారు. సారె బృందాలకు ఉచిత దర్శనంతో పాటు, కదంభం దేవస్థానం నుండి ప్రసాదాలను అందజేసారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతిసుజాత



విజయవాడ, జూలై 27 (నేటి శుభోదయ):-ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి సుజాత సోమవారం శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనానికి ఇంద్రకీలాద్రి కి విచ్చేయగా ఆలయ ఈవో సినా నాయక్ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనం చేయించి, వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ జగన్మాత సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి సునీత



విజయవాడ, జూలై 27 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి సునీత సోమవారం శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనానికి ఇంద్రకీలాద్రి కి విచ్చేయగా ఆలయ ఈవో సినా నాయక్ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనం చేయించి, వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## ప్రతి ఫిర్యాదుకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి శాశ్వత పరిష్కారం అందించాలి




విజయవాడ, జూలై 27 (నేటి శుభోదయ):-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు ఆదేశించారు.సోమవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి మూలకారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కార ప్రక్రియపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించడంతో పాటు తీసుకున్న చర్యలను పారదర్శకంగా వివరించాలని అన్నారు. సమస్యలు మళ్లీ తలెత్తకుండా శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 17 వినతులు అందగా వాటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై 10 ఫిర్యాదులు, ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన 4, రెవెన్యూ శాఖకు సంబంధించిన 1, యూసీడీ కు సంబంధించిన 2 ఫిర్యాదులు నమోదు కాగా, సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె. శకుంతల, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇన్చార్జ్) డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్లు చంద్రశేఖర్, కె. దుష్యంత్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, జె.డి. అమృత్, బి. చిన్నపరెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనకు విస్తృత యాంటీ మలేరియా ఆపరేషన్లు



విజయవాడ, జూలై 27 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జి డాక్టర్ గోపాల నాయక్ ఆదేశాల మేరకు నగరంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో యాంటీ మలేరియా ఆపరేషన్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా బయాలజిస్ట్ సూర్యనాయక్ ఆధ్వర్యంలో కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతంలో విస్తృత స్థాయిలో యాంటీ లార్వా చర్యలు చేపట్టారు.దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారే ప్రాంతాలను గుర్తించి ఫాగింగ్ నిర్వహించడంతో పాటు, సైడ్ కాలువల్లో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారాన్ని తొలగించి నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. బుడమేరు కాలువలో నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న గుర్రపు డెక్కలు, జల మొక్కలు, ఇతర వ్యర్థాలను తొలగించి కాలువలో నీరు నిరంతరాయంగా ప్రవహించేలా చర్యలు చేపట్టారు. కాలువ గట్లపై ఉన్న అడ్డంకులను కూడా తొలగించి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేకంగా పర్యవేక్షించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమల లార్వా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున, అటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా దోమల ఉత్పత్తిని సమర్థవంతంగా నియంత్రిస్తున్నారు.ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఉపయోగంలో లేని పాత్రలు, టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, జ్వరం లేదా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజారోగ్య శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. నగరాన్ని దోమల రహితంగా ఉంచేందుకు ప్రజలందరూ నగరపాలక సంస్థతో కలిసి సహకరించాలని కోరారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ఈఎస్ఐ ఆసుపత్రిని 300 పడకల తృతీయ స్థాయి వైద్యశాలగా, ఈఎస్ఐసీ వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కేంద్రానికి ఎంపీ చిన్ని విజ్ఞప్తి



విజయవాడ, జూలై 27 (నేటి శుభోదయ):- పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది బీమా కార్మికులు, వారిపై ఆధారపడిన కుటుంబాల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా, విజయవాడలోని ఉద్యోగుల రాష్ట్ర బీమా ఆసుపత్రిని ఉన్నతీకరించడంతో పాటు దాని ప్రస్తుత ప్రాంగణంలోనే ఒక ఈ ఎస్ ఐ సి వైద్య కళాశాలను స్థాపించడం అత్యవసరం అని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కేంద్ర కార్మిక ఉపాధి యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మండవియా ని పార్లమెంట్ లోని అయన కార్యాలయం లో కలిసి వినతి పత్రం అందించారు ఇటీవల ఈఎస్ఐ ఆసుపత్రి ని సందర్శించిన ఎంపీ చిన్ని ఆసుపత్రి అవసరాలు సిబ్బంది సమస్యలు సిబ్బంది కొరత లాంటి అంశాలపై రేపు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి పరిష్కారం తీసుకువస్తానని హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం సోమవారం కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చి త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు విజయవాడలోని గుణదలలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రి, ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం కింద 1968లో స్థాపించబడింది. దాదాపు ఆరు దశాబ్దాలుగా, ఇది బీమాదారులకు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోంది. ఈ ఆసుపత్రి ప్రస్తుతం భారత ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర బీమా కార్పొరేషన్ ( ఈ ఎస్ ఐ సి ), పరిపాలనా, ఆర్థిక వ్యవస్థ కింద, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీమా వైద్య సేవల ( ఐ ఎం ఎస్ ) విభాగం ద్వారా నిర్వహించబడుతోంది అని తెలియచేసారు. ప్రస్తుతం, ఈ ఆసుపత్రిలో 110 పడకల సామర్థ్యం ఉంది, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, ప్రసూతి, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఎమర్జెన్సీ మెడిసిన్, డయాగ్నస్టిక్ సర్వీసెస్, ఇతర ప్రత్యేక విభాగాలలో ద్వితీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది అని ఎంపీ అన్నారు. ఈ ఆసుపత్రి ప్రస్తుతం ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం జిల్లాలలో సుమారు 2.88 లక్షల బీమాదారులకు (ఐపీలకు), దాదాపు 10 లక్షల మంది ఆధారిత లబ్ధిదారులకు సేవలు అందిస్తోంది అని, కొన్ని దశాబ్దాలుగా, విజయవాడ ప్రాంతంలో వేగవంతమైన పారిశ్రామికీకరణ, వాణిజ్య సంస్థల విస్తరణ జరగడంతో, ఈఎస్ఐ లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. పర్యవసానంగా, బీమాదారుల జనాభా యొక్క పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ప్రస్తుతం ఉన్న 110 పడకల సౌకర్యం ఇకపై సరిపోవడం లేదు అని మంత్రికి తెలియచేసారు విజయవాడలోని ఈఎస్ఐ ఆసుపత్రి ప్రధాన బలాల్లో ఒకటి, ఇప్పటికే ఉన్న ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 25 ఎకరాల భూమి అందుబాటులో ఉండటం. అదనపు భూమిని సేకరించాల్సిన అవసరం లేకుండా, ఈ భూమిలో ఒక ఆధునిక 300 పడకల టెర్షియరీ కేర్ ఆసుపత్రితో పాటు ఈఎస్ఐసి వైద్య కళాశాలను నిర్మించడానికి సరిపోతుందని. ఈ విశిష్టమైన ప్రయోజనం, ఇటువంటి సమీకృత ఆరోగ్య సంరక్షణ, వైద్య విద్యా ప్రాజెక్టుకు విజయవాడను అత్యంత అనువైన ప్రదేశాలలో ఒకటిగా నిలుపుతుంది అని తెలియచేసారు. ఎంపీ చిన్ని అభ్యర్థనపై కేంద్రమంత్రి మాండవియ సానుకూలంగా స్పందించి త్వరలోనే వీటన్నిటిపై దృష్టి సాధిస్తామని తెలియజేశారు

## రైతులకు 5 లక్షల వరకు కిసాన్ క్రెడిట్ కార్డు రుణ పరిమితి. కేంద్రం వెల్లడి

**జిల్లాల వారీగా కేసీసీ జారీ, రుణాల పంపిణీ వివరాలను పార్లమెంట్‌కు సమర్పించిన కేంద్ర ప్రభుత్వం**



విజయవాడ, జూలై 27 (నేటి శుభోదయ):- పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్ రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల (ఖజజ) జారీ, వాటి ద్వారా అందుతున్న పంట రుణాలు, సత్వర రుణ చెల్లింపు ప్రోత్సాహకాలు, అలాగే రైతులకు అందించే రుణ పరిమితి పెంపు వంటి కీలక అంశాలపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఎంపీ శివనాథ్ రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి వివరాలు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఎంపీ అడిగిన ప్రశ్నల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ముఖ్యాంశాలను వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సంవత్సరాలుగా జిల్లా వారీగా జారీ చేసిన కిసాన్ క్రెడిట్ కార్డుల సంఖ్య, రైతులకు పంపిణీ చేసిన రుణాల వివరాలను రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదికల ఆధారంగా పార్లమెంట్‌కు సమర్పించినట్లు కేంద్రం తెలిపింది.2022--23 ఆర్థిక సంవత్సరం నుంచి వ్యవసాయ ఢ రైతు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న కిసాన్ రిన్ పోర్టల్ లో నమోదైన సమాచారం ప్రకారం, సవరించిన వడ్డీ రాయితీ పథకం కింద పంపిణీ చేసిన కేసీసీ రుణాలు, వాటిపై విడుదల చేసిన సత్వర రుణ చెల్లింపు ప్రోత్సాహకం వివరాలను జిల్లా వారీగా అందించినట్లు పేర్కొంది.2023లో కిసాన్ రిన్ పోర్టల్ ప్రారంభానికి ముందు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా వివరాలు నమోదు చేయలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.ఎంపీ శివనాథ్ లేవనెత్తిన మరో కీలక ప్రశ్నకు సమాధానంగా, 2025--26 కేంద్ర బడ్జెట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డులపై సవరించిన వడ్డీ సబ్సిడీ పథకం (వీ×ూా) కింద రైతులకు అందించే రుణ పరిమితిని 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.రైతులకు తక్కువ వడ్డీతో అధిక మొత్తంలో వ్యవసాయ రుణాలు అందించడమే ఈ నిర్ణయం లక్ష్యమని కేంద్రం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల అమలు, రుణాల పంపిణీ, కేంద్ర ప్రోత్సాహకాలపై పూర్తి వివరాలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ, రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ చిన్ని చొరవను రైతు సంఘాలు, వ్యవసాయ వర్గాలు అభినందిస్తున్నాయి

## ద్వారా సొంత నిధులతో కుట్టు మిషన్, తోపుడు బండి అందజేసిన యువనాయకులు బొండా సిద్ధార్థ




విజయవాడ, జూలై 27 (నేటి శుభోదయ):- సెంట్రల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన శ్రీమతి ప్రియాంక కు కుట్టు మిషన్‌కు అవసరమైన సామగ్రిని, పాయకాపురానికి చెందిన శ్రీమతి శివపార్వతి కు ఉపాధి కోసం తోపుడు బండిని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సహకారంతో, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ ౯ా-4 కార్యక్రమం ద్వారా సొంత నిధులతో అందజేశారు.సింగ్‌నగర్‌కు చెందిన ప్రియాంక ఇటీవల 45 రోజుల టైలరింగ్ శిక్షణ పూర్తి చేసి, కుట్టు పనులు చేసి కుటుంబాన్ని పోషించాలనే తన సంకల్పాన్ని ఎమ్మెల్యే ఉమా కు వివరించారు. అయితే కుట్టు మిషన్, అవసరమైన పరికరాలు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేకపోవడంతో సహాయం కోరగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బొండా ఉమా ఆదేశాల మేరకు బొండా సిద్ధార్థ సొంత నిధులతో కుట్టు మిషన్‌కు అవసరమైన అన్ని పరికరాలను అందజేశారు. పాయకాపురానికి చెందిన శివపార్వతి జీవనోపాధి కోసం తోపుడు బండి కావాలని విజ్ఞప్తి చేయగా, ఆమెకు కూడా ౯ా-4 కార్యక్రమం ద్వారా తోపుడు బండిని అందించి ఉపాధి కల్పించారు ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ, మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడి ఆత్మనిర్భరులుగా ఎదగాలనే లక్ష్యంతో అవసరమైన వారికి చేయూత అందిస్తున్నామని తెలిపారు. ఏదైనా నైపుణ్యం నేర్చుకుని ఉపాధి పొందాలనుకునే వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న౯ా-4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక మంది పేద కుటుంబాలకు తోపుడు బండ్లు, ఇస్త్రీ పెట్టెలు, కుట్టు మిషన్లు, విద్యా సహాయం, వైద్య సహాయం తదితర రూపాల్లో చేయూత అందిస్తున్నామని సిద్ధార్థ పేర్కొన్నారు.సెంట్రల్ లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి అండగా నిలిచి, అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు ఎమ్మెల్యే బొండా ఉమా, బొండా సిద్ధార్థ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు

## 'ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..'

**- ప్రజా సేవలోనే రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.!- కోరుకొండ కార్యాలయంలో అందుబాటులో స్వయంగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే..! - కార్యాలయానికి పోటెత్తిన నియోజకవర్గ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం ప్రజల చెంతనే ఉంటున్నారు. ఇందులో భాగంగా వారు కోరుకొండ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలను స్వయంగా కలుసుకున్నారు. సోమవారం ఉదయం నుండి కోరుకొండ కార్యాలయానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు, జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యాలయానికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే వారి వారి గ్రామాల్లో ఉన్న సమస్యలను, వ్యక్తిగత ఇబ్బందులను కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గ పరిధిలోని మౌలిక వసతులు, తాగునీటి ఎద్దడి, అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, మరియు పింఛన్లు, రేషన్ కార్డుల వంటి పలు సామాజిక సమస్యలపై ప్రజల నుండి ఎమ్మెల్యే స్వయంగా అర్జీలను (వినతిపత్రాలను) స్వీకరించారు. ప్రజా దర్బార్ తరహాలో సాగిన ఈ కార్యక్రమంలో అర్జీలు సమర్పించిన ప్రతి ఒక్కరికీ త్వరితగతిన న్యాయం చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.ప్రజలు సమర్పించిన అర్జీలపై ఎమ్మెల్యే 'బత్తుల' తక్షణమే స్పందించారు. పలు తీవ్రమైన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, త్వరితగతిన క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, ఆయా సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. రాజానగరం నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన సంకల్పం. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా పనిచేస్తోంది. ప్రజలు తమ సమస్యల నివృత్తి కోసం ఎప్పుడైనా, ఏ సమయంలోనైనా నన్ను సంప్రదించవచ్చు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఒక బాధ్యతగా తీసుకుని, పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షిస్తాం. కార్యాలయంలో ఎమ్మెల్యే తమకు అందుబాటులో ఉంటూ, తమ సమస్యలను ఓపికగా విని, అర్జీలు స్వీకరించడం పట్ల నియోజకవర్గ ప్రజలు మరియు కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మండల స్థాయి కబడ్డీ విజేత 'విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్'



యాడికి జూలై 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం నిర్వహించిన 'అనంతపురం ఛాంపియన్షిప్' మండల స్థాయి బాలుర కబడ్డీ పోటీల్లో విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ జట్టు ఘన విజయం సాధించి విన్నర్స్‌గా నిలిచింది. మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన క్రీడా జట్లు ఈ టోర్నమెంట్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నాయి.టోర్నీ ప్రారంభం నుంచి హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మరియు యాడికి జెడ్పిహెచ్ఎస్ జట్లు తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ఫైనల్స్‌కు చేరుకున్నాయి. అత్యంత ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా సాగిన తుదిపోరులో విజన్ హైస్కూల్ విద్యార్థులు అద్భుతమైన క్రీడా నైపుణ్యంతో రాణించి జెడ్పిహెచ్ఎస్ జట్టుపై విజయం సాధించారు. దీంతో విజన్ హైస్కూల్ జట్టు విన్నర్స్ ట్రోఫీని కైవసం చేసుకోగా, జెడ్పిహెచ్ఎస్ జట్టు రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది.అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో విజేతగా నిలిచిన విద్యార్థులకు నిర్వాహకులు ప్రతిభా పతకాలు (మెడల్స్), జ్ఞాపికలను ప్రధానం చేశారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక పోటీల్లో విజేతలుగా నిలిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చిన క్రీడాకారులను విజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు అమర్, శేఖర్, కోటి, ప్రసాద్ మరియు ఇతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## అధిక ధరలకు ఎరువుల దోపిడీ రూ. 3.4 లక్షల విలువైన యూరియా సీజ్



యాడికి జూలై 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధిక రేట్లకు ఎరువులు విక్రయిస్తూ, బిల్లులు ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడుతున్న వ్యాపారులపై వ్యవసాయ శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. యాడికి గ్రామంలోని 'శ్రీ వెంకట ఫర్టిలైజర్స్' దుకాణాన్ని గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సదరు దుకాణదారుడు రైతులకు ఎలాంటి బిల్లులు ఇవ్వకుండా, నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు అధికారులు ప్రత్యక్షంగా నిర్ధారించుకున్నారు. అంతేకాకుండా అనుమతులు లేకుండా అనధికారికంగా ఎరువుల నిల్వలను ఉంచినట్లు గుర్తించి, వెంటనే రూ. 3.4 లక్షల విలువైన 55.571 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్‌ను సీజ్ చేశారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు మాట్లాడుతూ.. రైతులను నిలువునా దోపిడీ చేస్తూ, బిల్లులు ఇవ్వకుండా, అనధికారికంగా ఎరువుల నిల్వలు ఉంచే డీలర్లపై కఠిన చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులను అమ్మాలని, రైతు కొనుగోలు చేసిన ప్రతి బస్తాకూ తప్పనిసరిగా రసీదు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమంగా ఎరువులు నిల్వ ఉంచినా లైసెన్సులు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా పాల్గొన్నారు...

## తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**: ఎంపీడీవో వీరరాజు**



యాడికి జూలై 27 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని యాడికి మండలంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వీరరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 14 పంచాయతీలు, 30 గ్రామాల పరిధిలో ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తమ పరిధిలోని బోర్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లను వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, పాడైన వాటికి తక్షణమే మరమ్మతులు చేయించాలని సూచించారు. మరమ్మతులకు నిధుల కొరత ఉంటే మండల పరిషత్ ఆమోదంతో 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించి నీటి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం గండికోట నుంచి సత్యసాయి వాటర్ పథకం ద్వారా గ్రామాల నీటి సంపులకు నీటిని సరఫరా చేస్తూ, క్రమం తప్పకుండా తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా నీటి సమస్య తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని హెచ్చరించారు...

## కారంపూడిలో కూటమి జైత్రయాత్రకు ఘన శ్రీకారం

**'ఇంటింటికీ తెలుగుదేశం -- ప్రతి ఇంటికీ జూలకంటి' ప్రచారంలో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ౧ సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ విజయానికి నిదర్శనమని వెల్లడి**



నేటి శుభోదయ జులై 27 పల్నాడు జిల్లా కారంపూడి :కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం -- ప్రతి ఇంటికీ జూలకంటి" కార్యక్రమానికి కారంపూడి మండలంలో విశేష ప్రజాదరణ లభించింది. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం పేట సన్నిగండ్ల, చిన్నగార్లపాడు, కారంపూడి గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు.ప్రచార కార్యక్రమానికి ముందు పేట సన్నిగండ్ల అడ్డరోడ్డు వద్ద శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. పెదకొదమగండ్ల, చినకొదమగండ్ల మీదుగా సాగిన ఈ ర్యాలీ చిన్నగార్లపాడు చేరుకోగా, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం కారంపూడి పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం', ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలతో పాటు గ్రామానికి అందించిన రూ. 9.09 కోట్ల సంక్షేమం, రూ. 56 లక్షల అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పట్టి పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రజల నుంచి లభించిన ఆదరణ తమపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనతో ముందుకు సాగుతోందన్నారు. కారంపూడి మండలంతో పాటు మాచర్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ యువ నాయకుడు జూలకంటి అక్కిరెడ్డి, సాగునీటి పంపిణీ కమిటీ చైర్మన్ పగులూరు అంజయ్య, ఎంపీపీ బొల్నెడి శ్రీనివాసరావు, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మునుగోటి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



# బడుగుల ఆత్మగౌరవానికి పెద్దపీట..

## స్మశాన వాటికల కోసం 52 సెంట్ల ప్రభుత్వ భూమి పంపిణీ

**ఒప్పిచర్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు హక్కు**

**ధృవీకరణ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**కారంపూడి, జూలై 27 పల్నాడు జిల్లా కారంపూడి**



బడుగు, బలహీన, అణగారిన వర్గాల ఆత్మగౌరవ పరిరక్షణకే కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు స్మశాన వాటికల కోసం ప్రభుత్వం కేటాయించిన భూముల హక్కు ధృవీకరణ పత్రాలను సోమవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఒప్పిచర్ల గ్రామంలో పలు బడుగు వర్గాలకు దశాబ్దాలుగా స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్‌కు ప్రభుత్వ భూమిని గుర్తించి కేటాయించాలని ఆదేశించగా, మొత్తం సుమారు 52 సెంట్ల ప్రభుత్వ భూమిని వివిధ వర్గాలకు స్మశాన వాటికల కోసం మంజూరు చేశారు. ఈ సందర్భంగా చెంచు, ఎరుకల, బుడగజంగాలు, మాల, రజకులు, నాయి బ్రాహ్మణులు, విశ్వబ్రాహ్మణులు, గంగిరెద్దుల వర్గాలకు హక్కు ధృవీకరణ పత్రాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. చెంచులకు 10 సెంట్లు, ఎరుకలకు 10 సెంట్లు, బుడగజంగాలకు 8 సెంట్లు, మాలలకు 8 సెంట్లు, రజకులకు 5 సెంట్లు, నాయి బ్రాహ్మణులకు 2 సెంట్లు, విశ్వబ్రాహ్మణులకు 2 సెంట్లు, గంగిరెద్దుల వర్గానికి 2 సెంట్ల భూమి కేటాయించారు. స్మశాన వాటికల కోసం భూమి కేటాయించి తమ చిరకాల సమస్యకు పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి, టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి పుల్లయ్యకు లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే చారిత్రాత్మక చర్యగా వారు అభివర్ణించారు.

# పశ్చిమ వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం. పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి



విజయవాడ, జూలై 27 (నేటి శుభోదయ):- బ్రాహ్మణ వీధిలోని వైసిపి పశ్చిమ కార్యాలయంలో జిల్లా మైనారిటీ వైసిపి అధ్యక్షులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, 'మిస్సైల్ మ్యాన్' డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పశ్చిమ వైసిపి ఇంఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయన చిత్రపటం కు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ భారత 11వ రాష్ట్రపతిగా, ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్తగా, ఆచార్యునిగా, రచయితగా దేశానికి అబ్దుల్ కలాం అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. 1931 అక్టోబర్ 15న రామేశ్వరంలో జన్మించిన కలాం , 2015 జులై 27న తుదిశ్వాస విడిచే వరకు దేశ ప్రయోజనాల కోసమే జీవించారని తెలిపారు. దేశ రక్షణ రంగంలో కలాం సాధించిన విజయాలు భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తం చేశాయని, అందుకే ఆయనను 'మిస్సైల్ మ్యాన్'గా పిలుచుకుంటామని వెలంపల్లి పేర్కొన్నారు. భావితరాల భవిష్యత్తు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన కలాం, తన జీవితాంతం యువతను మేల్కొల్పడానికి, వారిలో ఆశయాలను నూరిపోయడానికి నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గదర్శకత్వం మరియు ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగడమే కలాం కు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ చైర్మన్ లు, మైనారిటీ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## పుణ్యక్షేత్రాలను సందర్శించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంత పురం బ్యూరో 27 నేటి శుభోదయ :ఆగ్రాలోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన తాజ్ మహల్, చారిత్రాత్మక ఆగ్రా కోట, అనంతరం మధుర శ్రీకృష్ణ జన్మభూమిని నా సతీమణితో కలిసి దర్శించుకోవడం ఎంతో ఆనందంగా, ఆధ్యాత్మికంగా అనిపించిందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రేమకు ప్రతీకగా నిలిచిన తాజ్ మహల్ వైభవం, భారత చరిత్రను చాటిచెప్పే ఆగ్రా కోట గొప్పతనం, శ్రీకృష్ణ జన్మస్థలమైన మధురలో దివ్య దర్శనం---ఈ యాత్ర మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ని కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి



అనంత పురం బ్యూరో జూలై 27 నేటి శు భోదయ :కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు ఆమలినేని సురేంద్రబాబు ను జిల్లా వైద్యాధికారి కట్టా వెంకటేశ్వర్లు కలిసి పరిచయం చేసుకున్నారు. జిల్లాలో ఎమ్మెల్యేలను కలుసుకుంటున్న కార్యక్రమంలో భాగంగా కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే ను కూడా మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

## 'తాగునీటికే ప్రాధాన్యం.. పొలాలకు నీటిని మళ్లించవద్దు!

**– రైతులకు కాలువ అధికారుల ముందస్తు అవగాహన..!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కాలువ నీటిని కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పంట పొలాలకు మళ్లించవద్దని నీటిపారుదల శాఖ అధికారులు రైతులకు స్పష్టం చేశారు. నీటి ఎద్దడి తీవ్రతరం కాకుండా ఉండేందుకు పోలవరం ఎడమ ప్రధాన కాలువ అధికారులు ముందస్తుగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. పేరయ్య మాట్లాడుతూ... కాలువల్లో ప్రవహిస్తున్న నీటిని తాగునీటి అవసరాలకు భద్రపరచడం అత్యంత కీలకమని తెలిపారు. వేసవి తీవ్రత, వర్షాభావం దృష్ట్యా నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నీటి కొరతను అధిగమించేందుకు ముందస్తు చర్యగా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, పుష్కర మరియు ఇతర కాలువ సిబ్బంది పాల్గొన్నారు. కాలువ వెంట నిఘా ఉంచి, నీటి దుర్వినియోగాన్ని అరికడతామని అధికారులు వెల్లడించారు.

# విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయి ఫలితాలపై దృష్టిపెట్టాలి

**-మంత్రి నారా లోకేష్**

**-విద్యార్థులకు మార్కులు రాకపోతే సీఎం నా మార్కులు తగ్గిస్తారు..కృష్ణా జిల్లా పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేష్**

**-పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై ఆరా**




పునాదిపాడు, జులై 27,( అజయ్ నారగాని - నేటి శుభోదయ) విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని, ఫలితాలపై దృష్టిపెట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై మంత్రి ఆరా తీశారు. ముందుగా పాఠశాలలోని పదో తరగతి 'ఏ' సెక్షన్ విద్యార్థులతో మంత్రి సంభాషించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మీ సీనియర్స్ కంటే మీరు బాగా చదవాలి. గతేడాది పదో తరగతిలో 67శాతం మంది విద్యార్థులు మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర సరాసరి కంటే ఇది 11 శాతం తక్కువ. మీకు మార్కులు రాకపోతే సీఎం చంద్రబాబునాయుడు నా మార్కులు తగ్గిస్తారని, కాబట్టి మీరంతా బాగా చదవాలని వారిని ఉత్సాహపరిచారు.

### మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమే

విద్యార్థులకు పదో తరగతి చాలా ముఖ్యం. పది, ఇంటర్మీడియట్ చదివే సమయంలో నా జీవితంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఇప్పుడు మంచి మార్కులు వస్తేనే భవిష్యత్ బాగుంటుందని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ అందజేత, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి ఆరా తీశారు. బాగుందని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ప్రజాప్రభుత్వంలో మధ్యాహ్న భోజనానికి ఫైన్ రైస్ ను వినియోగిస్తున్నామని చెప్పారు. రాగి జావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం అని మంత్రి సరదాగా ప్రశ్నించగా.... అధికశాతం మంది విద్యార్థులు చిక్కీ ఇష్టమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రభుత్వం కృషిచేస్తోందని, అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తోందని, మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమేనని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. చదువుకున్నది జీవితంలో ఎంతవరకు ఉపయోగపడుతున్నదన్నది ముఖ్యం, లోకజ్ఞానం కూడా అవసరమేనని పేర్కొన్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

### అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉండటంపై మంత్రి అసంతృప్తిలిశ్రీ

గతేడాది కంటే ఈ ఏడాది 19 మంది విద్యార్థులు పాఠశాలలో కొత్తగా ప్రవేశాలు పొందారు. ఇందుకు పాఠశాల సిబ్బందిని మంత్రి అభినందించారు. మౌలిక సౌకర్యాల్లో పాఠశాల 2.76 రేటింగ్ సాధించింది. అయితే పాఠశాలలోని విద్యార్థులు అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉండటంపై మంత్రి అసృతృప్తి వ్యక్తం చేశారు. అద్భుతమైన మౌలిక సౌకర్యాలు, మంచి ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ లెర్నింగ్ అవుట్ కమ్స్, సమ్మెటివ్, ఫార్మాటివ్ అసెస్ మెంట్స్ లో స్కూల్ వెనుకబడి ఉంది. లెర్నింగ్ అవుట్ కమ్స్ లో 0.9శాతం రేటింగ్ సాధించింది. పట్టణ ప్రాంతానికి దగ్గరగా ఉన్న పాఠశాల అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉందని, లెర్నింగ్ అవుట్ కమ్స్ పై ప్రత్యేక దృష్టిసారించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టాలని సూచించారు. అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కావడాన్ని నివారించాలన్నారు. ఒకేషనల్ ల్యాబ్స్ పైనా దృష్టిసారించాలని ఆదేశించారు. ఇంటర్ లో ఒకేషనల్ కోర్సులపై దృష్టిసారించడం ద్వారా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని,ఫలితాలపై దృష్టిపెట్టాలని అన్నారు. పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విషయంలోనూ మంత్రి ఆరా తీశారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఫలితాల మెరుగుదలకు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలని, విద్యావ్యవస్థ బాగుండాలంటే సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ రెండూ ముఖ్యమేనని చెప్పారు. పదో తరగతి పరీక్షా ఫలితాల మెరుగుదలపై దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని, ఫలితాలపై దృష్టిపెట్టాలన్నారు. 340 మంది ఉన్న పాఠశాలలో మార్పు కనపడాలని, ఆ మార్పు ఫలితాల్లో ప్రతిబింబించాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదో తరగతి విద్యార్థులతో మంత్రి మాట్లాడారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రశ్నించారు. విద్యార్థులకు ఆటోగ్రాఫ్ లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్,జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.వెంకటేశ్వరరావు, ఆర్జేడీఎస్ నాగమణి, డీఈవో యూవీ సుబ్బారావు, ఎంఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం ప్రారంభం - 2 ఏళ్ల పాలనపై ప్రచారం

**-పోలిమెట్లలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటి పర్యటన.-ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ.-ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే రాము**



గుడ్లవల్లేరు జులై 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిలో ముందుందనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమం సోమవారం నుండి గుడివాడ నియోజకవర్గంలో ప్రారంభమైంది. గుడ్లవల్లేరు మండలం పోలిమెట్ల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. కూటమి శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే రాము, ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ముద్రించిన ప్రచార కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ప్రతి ఇంటిని సందర్శించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ"గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తోందన్నారు. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, పేదలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని ఉద్ఘాటించారు. ఇంటింటికి సంక్షేమం అందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే మళ్లీ అధికారంలోకి వచ్చామని, ఇప్పుడు ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తున్నామని ఎమ్మెల్యే రాము చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తాం" అని ఎమ్మెల్యే రాము అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్, అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పెంపు, రైతు భరోసా వంటి పథకాలపై కరపత్రాల ద్వారా వివరాలు ఇచ్చామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించామని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే రాము చెప్పారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అబ్జర్వర్ సర్దార్ బిగ్, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, సీనియర్ టిడిపి నాయకులు కోసరాజు బాపయ్య చౌదరి, జగన్మోహనరావు, కొండాలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, కొడాలి రామరాజు, ఆంజనేయులు, చలసాని శ్రీధర్, పెన్నేరు రమేష్, పెద్దిబోయిన రాజు, వల్లభనేని రంగబాబు, పామర్తి సత్తిబాబు, నిమ్మగడ్డ సత్యసాయి,అబ్దుల్ సత్తార్, బొప్పన శివప్రసాద్, గుడపాటి నరేష్, కళ్యాణపు నవాబు, యుగంధర్, కోగంటి రాధాకృష్ణ,సీతారాం, వల్లభనేని, సుబ్బారావు చౌదరి, రావాడ గోపాల్, పిచ్చేశ్వరరావు, దగ్గుమిల్లి వెంకటేశ్వరరావు, మన్యం నరసింహారావు, గోవాడ శివ, వెంకటేశ్వరరావు, ఆదిశేషు, మల్ల రామారావు, తోట మల్లి, పామర్తి కన్య భాస్కరరావు,గ్రామ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, కాటూరి శ్రీనివాసరావు, అట్లూరి స్వరూప్, కలపాల వెంకటేశ్వరరావు, లంకపల్లి ఫణి, కొల్లూరి ప్రసాద్, అట్లూరి పామేదత్తు, అట్లూరి మురళి, పాటూరి బుల్లయ్య, వేమవరపు భాస్కరరావు, కొడాలి రవి, కొత్త సాయి, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఐదేళ్లుగా పరారీలో ఉన్న గంజాయి కేసు ప్రధాన నిందితుడి అరెస్ట్..!!

**- సామర్లకోటలో నిందితుడిని అదుపులోకి తీసుకున్న రోలుగుంట పోలీసులు**

**- రెండు పెండింగ్ న్,బి, డబ్ల్యు లు, మరొక కేసులో ప్రమేయం గుర్తింపు**



( నేటి శుభోదయ జులై : 28 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) గత ఐదేళ్లుగా పోలీసుల కళ్లు గప్పి తిరుగుతున్న గంజాయి కేసు ప్రధాన నిందితుడిని రోలుగుంట పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు వివరాలు:జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఉత్తర్వుల మేరకు, సుదీర్ఘకాలంగా పరారీలో ఉన్న నేరస్థులను పట్టుకోవడానికి ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో, 2022 మే నెలలో మారుతి కారులో 60 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన కేసులో (క్రైమ్ .నెంబర్ .108/2022) ప్రధాన నిందితుడైన (ఏ 1) రత్నంపేటకు చెందిన అర్లి గణేష్ (తండ్రి: రాజారావు) పరారీలో ఉన్నాడు. అప్పట్లో ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయగా, గణేష్ మాత్రం తప్పించుకున్నాడు. ప్రత్యేక బృందాల విచారణలో నిందితుడు సామర్లకోటలో నివాసముంటున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో, వెంటనే పోలీసులు అక్కడకు వెళ్లి చాకచక్యంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి 14 రోజుల రిమాండ్ విధించింది.

పాత కేసులు:అరెస్టయిన అర్లి గణేష్‌పై గతంలో నమోదైన రెండు గంజాయి కేసులలో (క్రైమ్ .నెంబర్ .62/2016 మరియు క్రైమ్ .నెంబర్ . 79/2017) నాన్-బెయిలబుల్ వారెంట్లు (న్ బి డబ్ల్యు ) పెండింగ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

పోలీస్ సిబ్బందికి అభినందనలు:ఐదేళ్లుగా లభించని నిందితుడి ఆచూకీ కనిపెట్టి అరెస్ట్ చేయడంలో కీలకపాత్ర పోషించిన కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు, రోలుగుంట ఎస్ఐ రామకృష్ణారావు మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించి దివిసీమకు పేరు తేవాలి

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష**

**అమరావతి ఛాంపియన్ షిప్-2026 నియోజకవర్గ జట్ల ఎంపిక ప్రారంభం**



అవనిగడ్డ, జులై 27 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) విద్యార్థులు క్రీడల్లో రాణించి దివిసీమకు మంచిపేరు తేవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. సోమవారం అవనిగడ్డలోని ఇండోర్ స్టేడియంలో అమరావతి ఛాంపియన్ షిప్-2026 నియోజకవర్గ జట్ల ఎంపికను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు విశేష ప్రోత్సాహం అందిస్తోందన్నారు. విద్యార్థులు తమకు ఆసక్తి కలిగిన క్రీడలో నైపుణ్యం పెంచుకుని ఎదగాలని పిలుపునిచ్చారు. మూడు రోజులపాటు జరిగే ఎంపిక ప్రక్రియను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ షటిల్ కోర్టు ఓపెన్ చేసి, షటిల్ ఆడి ప్రారంభించారు. సెలక్షన్లకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. అనంతరం ఆర్చరీ, అథ్లెటిక్స్, బాడ్మింటన్, బాస్కెట్ బాల్, ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను వ్యాయామ ఉపాధ్యాయులు చేపట్టారు. కార్యక్రమంలో ఎంఈఓలు అన్నపరెడ్డి పిచ్చయ్య, సనకా శ్రీకాంత్, అసోసియేషన్ అధ్యక్షులు బడే వెంకటేశ్వరరావు, కార్యదర్శి బీపీఎల్ ప్రసాద్, కోశాధికారి నవీన్, గరికపాటి మారుతీ, అప్పికట్ల రామారావు, తాతాజీ, మునగాల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయాలు.. వినియోగంపై వెదుళ్ళపల్లి పోలీసుల మెరుపు దాడులు.

**నలుగురు అరెస్టు.. 190 గ్రాముల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, స్కూటర్ స్వాధీనం**



బాపట్ల నేటి శుభోదయ(రవికిరణ్), జూలై 27: గంజాయి విక్రయాలు, వినియోగంపై వెదుళ్లపల్లి పోలీసులు ఉక్కుపాదం మోపారు. గంజాయి సేవిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా.. విక్రయదారుడి ఆచూకీ లభించింది. దీంతో మొత్తం నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి సుమారు 190 గ్రాముల గంజాయి, నాలుగు మొబైల్‌ఫోన్లు, రూ.600 నగదు, టీవీఎస్ జూపిటర్ స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. జూలై 26న మధ్యాహ్నం వెదుళ్లపల్లి గ్రామంలోని వడ్డెరపాలెం ఎదురుగా ఉన్న హిందూ శ్మశానవాటిక వద్ద కొందరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఎస్ఐ ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు, క్లూస్ టీం, మధ్యవర్తులతో కలిసి అక్కడ దాడి చేశారు. ఈ సందర్భంగా పేరం సాయిచంద్, దేవరకొండ హేమంత్‌కుమార్, రావినూతల అచ్చుత్ సాయికుమార్ గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారు. వారి వద్ద మూడు గంజాయి ప్యాకెట్లు లభించాయి. విచారణలో కుప్పలమెట్ట, వెదుళ్లపల్లి గ్రామానికి చెందిన దేవి ఏడుకొండలు రెడ్డి వద్ద రూ.600కు గంజాయి కొనుగోలు చేసినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో దేవి ఏడుకొండలు రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా.. అతని వద్ద 15 గంజాయి ప్యాకెట్లు, రూ.600 నగదు, టీవీఎస్ జూపిటర్ స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం నలుగురి నుంచి సుమారు 190 గ్రాముల గంజాయి, నాలుగు మొబైల్‌ఫోన్లు, స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 27(బి), 20(బి)(ఐఐ)(ఎ) ఆర్/డబ్ల్యూ 8(సి) కింద కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. గంజాయి విక్రయాలు, సరఫరాతో సంబంధం ఉన్న మరికొందరి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఆదేశాల మేరకు.. బాపట్ల సబ్‌డివిజన్ డీఎస్పీ చి. చంద్రమౌళి సూచనలతో.. బాపట్ల రూరల్ సీఐ బి. హరికృష్ణ పర్యవేక్షణలో ఈ దాడి జరిగింది. కేసును సమర్థవంతంగా ఛేదించిన ఎస్ఐ ఎం. వెంకటేశ్వర్లు, హెచ్‌సీలు తిరుపతిరాజు, అంకయ్య, పీసీలు రమేష్, రాజేష్‌లను ఎస్పీ అభినందించారు.

నిందితులపై నమోదైన కేసులు

- దేవి ఏడుకొండలు రెడ్డి: గంజాయి విక్రయ ఆరోపణలపై అరెస్టు
- పేరం సాయిచంద్: 4 కేసుల్లో నిందితుడు
- దేవరకొండ హేమంత్‌కుమార్: 11 కేసుల్లో నిందితుడు
- రావినూతల అచ్చుత్ సాయికుమార్: 2 కేసుల్లో నిందితుడు.



## జుట్టు కోసం కొబ్బరినూనెను వాడాలా.. లేక కొబ్బరిపాలనా..?



జుట్టు పొడవుగా, ఒత్తుగా ఉండేలా ఎన్నో రకాల ఉత్పత్తులు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మీరు మీ జుట్టు సంరక్షణ దినచర్యలో ఈ ఫ్యాన్సీ ఉత్పత్తులను ఉపయోగిస్తుంటే, మీరు తప్పనిసరిగా అందులో మార్పులు చేయవలసి ఉంటుంది. జుట్టు అందాన్ని పెంపొందించుకోవడానికి ఒకవైపు మార్కెట్‌లో లభించే కెమికల్ ప్రొడక్ట్స్‌ను వాడుతూనే, మరోవైపు కొందరు ఇంటి నివారణల సాయం కూడా తీసుకుంటారు. జుట్టు సంరక్షణ పేరు వినగానే చాలా మందికి కొబ్బరినూనె గుర్తుకు వస్తుంది. దేశంలోని చాలా మంది ప్రజలు కొబ్బరి నూనెతో తలకు మసాజ్ చేయడానికి ఇష్టపడతారు. ఇది మీ జుట్టును మూలాల నుండి కండిషన్ చేస్తుంది మరియు పోషణను కూడా అందిస్తుంది. అయితే మీరు వారానికి ఒకసారి కొబ్బరి పాలతో చేసిన హెయిర్ మాస్క్‌ను కూడా అప్లై చేసుకోవచ్చు. ఆరోగ్యకరమైన జుట్టు కోసం కొబ్బరి నూనె లేదా కొబ్బరి పాలు.. రెండింటిలో ఏది వాడాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం. ఈ రోజుల్లో, చాలా మంది జుట్టుకు నూనె రాయడానికి ఇష్టపడడం లేదు. అటువంటి పరిస్థితిలో మీరు వారానికి ఒకసారి కొబ్బరి పాలతో చేసిన హెయిర్ మాస్క్‌ను అప్లై చేయవచ్చు. ఇందులో ఉండే ఫ్యాటీ యాసిడ్స్ జుట్టుకు అంతర్గత పోషణను అందిస్తాయి. అయితే, పొడవాటి జుట్టు కోసం మనం కొబ్బరి నూనె లేదా కొబ్బరి పాలను అప్లై చేయాలా అనే ప్రశ్న తరచుగా చాలా మంది మనస్సులో ఉంటుంది. ఆరోగ్యకరమైన జుట్టు కోసం మీరు ఈ రెండింటిలో దేనిని అప్లై చేయాలి అనే వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నూనె మీ జుట్టును లోపలి నుండి కండిషన్ చేయడానికి సహాయపడుతుంది. పొడి, దెబ్బతిన్న మరియు నిస్తేజమైన జుట్టు కోసం కొబ్బరి నూనెను ఉపయోగించడం మంచిది. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్, విటమిన్లు ఇ మరియు కె మరియు ఐరన్ పుష్కలంగా ఉంటాయి, దీని కారణంగా తలకు మరియు జుట్టుకు అవసరమైన పోషణ లభిస్తుంది. కొబ్బరి నూనెలో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉంటాయి, దీని కారణంగా ఇది చుండ్రు మరియు ఇతర స్కాల్ప్ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. అటువంటి పరిస్థితిలో, రుతుపవనాల సమయంలో స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌ను నివారించడానికి మీరు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. మీరు వేడి స్టైలింగ్ సాధనాలను ఉపయోగించే ముందు కొబ్బరి నూనెను కూడా ఉపయోగించవచ్చు. ఇది మీ జుట్టు పాడవకుండా కాపాడుతుంది. కొబ్బరి పాలు దాని మాయిశ్చరైజింగ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి, ఇవి మీ తల చర్మం మరియు జుట్టును హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతాయి. మీ జుట్టు చాలా పొడిగా లేదా నిర్జీవంగా ఉంటే, మీరు కొబ్బరి పాలతో హెయిర్ మాస్క్‌ని సిద్ధం చేసుకోవచ్చు. కొబ్బరి పాలలో విటమిన్ సి, ఇ, బి1, బి3, బి5 మరియు బి6 వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అదనంగా, ఇందులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం మరియు సెలీనియం కూడా ఉంటాయి, ఇది మీ జుట్టును ఆరోగ్యంగా మరియు మృదువుగా చేస్తుంది. కొబ్బరి పాలలో పుష్కలంగా ప్రొటీన్ ఉంటుంది, దీని కారణంగా జుట్టు నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, జుట్టు రాలడాన్ని నివారించడం ద్వారా జుట్టు పెరుగుదలను పెంచడంలో సహాయపడుతుంది.

## ఈ హెర్బల్ డ్రింక్స్ తీసుకోండి

### కొలెస్ట్రాల్ మరియు గుండె సమస్యలకు చెక్ పెట్టండి.!



మనం ఉన్న ఈ ఆధునిక కాలంలో జీవన శైలి మరియు చెడు ఆహార అలవాట్ల వలన ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాం.అందులో చాలా మంది గుండె సమస్యలతో బాధపడుతున్నారు. గుండె సమస్యలు వచ్చేందుకు చాలా కారణాలు కూడా ఉన్నాయి. అయితే గుండె రక్తనాళాల్లో ఫలం అనేది పేరుకుపోయి దానికి అడ్డుపడుతుంది. ఇది కొలెస్ట్రాల్ మరియు కాల్షియం ఇతర రక్త భాగాలలో కూడా తయారు అవుతుంది. అలాగే రక్తనాళాల్లో మందపాటి పోర అనేది ఏర్పడడం వలన కూడా రక్తప్రసరణ జరగదు. దీనిని నియంత్రించేందుకు ఉదయాన్నే కొన్ని డ్రింక్స్ తీసుకోవడం చాలా అవసరం. ఇది కొలెస్ట్రాల్ ను బయటికి పంపేందుకు,హృదయ ఆరోగ్యాన్ని కాపాడేందుకు కూడా ఎంతగానో మేలు చేస్తుంది. ఆ డ్రింక్స్ ఏమిటో ఇప్పుడు మనం చూద్దాం.. నిమ్మరసం ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఈ నిమ్మ రసాన్ని గనక తీసుకున్నట్లయితే గుండె ఆరోగ్యంగా మారుతుంది. అలాగే ఇది గుండె రక్తనాళాలను సహజంగానే బాగుచేస్తుంది. నిమ్మకాయ లో ఉండే సిట్రస్ యాసిడ్ ఫలకాన్ని తొలగించి రక్తప్రసరణకు ఎంతో మెలు చేస్తుంది. దీని వలన జీవ క్రియ కూడా ఎంతో మెరుగ్గా ఉంటుంది. అలాగే గుండె ఆరోగ్యం కూడా ఎంతో బాగుంటుంది.. పసుపు, మిరియాల పాలు : దీనిలో యాంటీ ఇన్ఫ్లమెంటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఈ పాలను తీసుకున్నట్లయితే రక్తనాళాల్లో ఫలకం అనేది తయారవ్వకుండా చూస్తుంది. అంతేకాక గుండె సమస్యల ప్రమాదాలను కూడా నియంత్రిస్తుంది. అయితే ఒక గ్లాసు వేడి పాలల్లో కొద్దిగా పసుపు మరియు చిటికెడు మిరియాల పొడిని వేసుకొని తాగితే చాలా మంచిది ఉసిరి రసం : ఉసిరి రసంలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనిని కూడా కాళీ కడుపుతో తీసుకున్నట్లయితే గుండె కండరాలు ఎంత మెరుగ్గా తయారవుతాయి. అలాగే కొలెస్ట్రాల్ మరియు వాపు ను కూడా నియంత్రిస్తుంది మెంతుల నీరు : మెంతులను గనక నానబెట్టుకొని ఆ నీటిని కనుక తీసుకున్నట్లయితే కొలెస్ట్రాల్ ను నియంత్రిస్తుంది. మెంతులను రాత్రి టైం లో నీటిలో నానబెట్టుకొని ఉదయం లేవగానే తీసుకుంటే మంచిది. దీని వలన రక్తనాళాల్లో పోర అనేది తగ్గుతుంది.అలాగే గుండె పనితీరు కూడా ఎంతో మెరుగుపడుతుంది వెల్లుల్లి టీ : వెల్లుల్లి ఆరోగ్యానికి ఎంతో మంచిది. వెల్లుల్లి గుండె ఆరోగ్యానికి కూడా ఎంతగానో రక్షిస్తుంది. దీనిని టీ రూపంలో తీసుకున్నట్లయితే కొలెస్ట్రాల్ కూడా తగ్గి రక్తనాళాల మందాన్ని కూడా నియంత్రిస్తుంది. మీరు ప్రతిరోజు గనుక గార్లిక్ టీ ని తీసుకున్నట్లయితే రక్తనాళాల్లోని అడ్డంకులు కూడా సహజంగా తొలగిపోతాయి గ్రీన్ టీ : గ్రీన్ టీ ని తీసుకోవటం వలన బరువు కూడా తొందరగా తగ్గుతారు. అలాగే గుండె రక్తనాళాలను శుద్ధి చేయటానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే బ్రేక్ ఫాస్ట్ తర్వాత ఒక కప్పు గ్రీన్ టీ తీసుకున్నట్లయితే గుండె రక్తనాళాలు ఎంతో శుభ్రంగా ఉంటాయి. అలాగే గుండె సమస్యలు కూడా దూరం అవుతాయి. అల్లం దాల్చిన చెక్క టీ : గుండె ఆరోగ్యాన్ని రక్షించడంలో ఈ రెండు కూడా ముందు వరుసలో ఉంటాయి. అలాగే అల్లం రక్తనాళాల వాపును కూడా నియంత్రిస్తుంది. అయితే దాల్చిన చెక్క రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. అంతేకాక రక్త ప్రసరణ కూడా ఎంతో మెరుగుపడేలా చేస్తుంది. ఈ రెండిటిని కలిపి టీలా చేసుకొని తాగినట్లయితే మీ బాడీలోని కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది.అలాగే గుండె రక్తనాళాలు సక్రమంగా పని చేయటంలో కూడా సహాయం చేస్తుంది

## ఈ ఐటమ్స్ తో కలిపి టీ తాగుతున్నారా.. అయితే జర జాగ్రత్త



చాలా మంది ఉదయం టీతో ప్రారంభిస్తారు. కొంతమందికి ఇది చాలా ఇష్టం, వారు రోజుకు చాలా కప్పుల టీ తాగుతారు. కొందరికి టీతో పాటు ఏదైనా తినే అలవాటు ఉంటుంది. వీటిలో రోటీ, బిస్కెట్లు లేదా పకోడాలను ఇష్టపడతారు. టీతో కొన్ని పదార్థాలు తినడం ప్రమాదకరం, అయితే టీతో పాటు తీసుకుంటే చాలా తీవ్రమైనది కావచ్చు. ఈ విషయం ఏంటో తెలుసుకుందాం చాలా మంది టీ, స్నాక్స్ కలిసి తినడానికి ఇష్టపడతారు. ఇంట్లో అతిథులకు టీతోపాటు పకోడాలు కూడా ఇస్తారు, అయితే ఈ కాంబినేషన్ అనేక సమస్యలను పెంచుతుందని చాలా తక్కువ మందికి తెలుసు. నిజానికి, టీతో పాటు ఉప్పు లేదా గింజలు తినడం ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. ఏదైనా ఉప్పగా ఉండే పదార్థం టీతో ప్రతిస్పందిస్తుంది, దీని వలన కడుపు నొప్పి వస్తుంది. టీలో టానిన్లు ఉంటాయి, ఇవి ఉప్పులో ఉండే ఇనుము మరియు ఇతర పోషకాలను నాశనం చేస్తాయి. టీతో పకోడీలు తింటే జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. ఇది అనేక ఇతర కడుపు సంబంధిత సమస్యలను కలిగిస్తుంది, కాబట్టి టీతో ఉప్పు లేదా శనగ పిండి పదార్థాలను ఎప్పుడూ తినకూడదు. పుల్లటి చీజ్ లేదా నిమ్మకాయతో చేసిన ఏదైనా టీతో తినకూడదు. నిజానికి, నిమ్మలో ఉండే ఆమ్ల మూలకాలను కలపడం ద్వారా టీ కడుపులో ఆమ్లాన్ని సృష్టించగలదు. దీని కారణంగా గుండె మంట సంభవించవచ్చు.

# ఏ వయసులో ఏ ఆహారం





ఆహారానికి వయసు ఉండదు కానీ, ఏ వయసుకు తగ్గ ఆహారం ఆ వయసులో తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుంటాయంటున్నారు పోషకాహార నిపుణులు. ఎదిగే వయసు పిల్లలు తీసుకోవలసిన ఆహారంలో ఉండవలసినవి వృదులు తీసుకోవలసిన ఆహారం ఒకటి కాదు. అదేవిధంగా టీనేజీ అమ్మాయిలు, యాభైలలో ఉండే స్త్రీలు వేర్వేరు ఆహారాలు తీసుకోవాలి. ఇంతకీ ఏ వయసు వారు ఏ ఆహారం తీసుకుంటే మంచిదో చూద్దామా? ఇప్పుడు పిల్లలు తినే ఆహారంలోప్రోటీన్లు తక్కువబీ పిండి పదార్థాలు, కొవ్వులు ఎక్కువ ఉంటున్నాయి. ఇలాంటి ఆహారం తినటం వల్ల వయసుకు తగిన పెరుగుదల ఉండదు. అధిక బరువు, హార్మోన్లలో మార్పుల లాంటి సమస్యలు మొదలవుతాయి. కాబట్టి ఈ వయసు నుంచే సమతులాహారం ఇస్తూ ఆహారంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉండేలా చూసుకోగలిగితే భవిష్యత్తులో హైపర్‌టెన్షన్, మధుమేహం, రక్తపోటు మొదలైన ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి కాబట్టి గుడ్లు, ఆకుకూరలు, తాజాపళ్లు, కూరగాయలు˘బాదం, వాల్‌నట్స్, వేరుసెనగ˘గోధుమలు, పెసలు, పాలు, వెన్న, పెరుగు మాంసం, చేపలు, జున్ను రాజ్మా, సెనగలు, బొబ్బర్లు, సాయంత్రం అల్పాహారంగా బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఉడకబెట్టిన సెనగలు, మొక్కజొన్నలాంటివి ఇవ్వాలి.

### 15 నుంచి 25 ఏళ్ల వయసు

తక్కువ నూనె, తీపి, మసాలాలతో రుచికరమైన స్నాక్స్ వండే విధానాలను నేర్చుకుని పిల్లల మనసు గెలవగలిగితే బజార్లో దొరికే ఫాస్ట్ ఫుడ్స్‌కు పిల్లలు ఆకర్షితులవకుండా ఉంటారు ˘అలాగే మాంసాహారం వండేటప్పుడు ఎక్కువ నూనెలో వేయించకుండా ఆవిరి మీద ఉడికించి ఇవ్వాలి మాంసాహారంతోపాటు కూరగాయలు కూడా ఇవ్వాలి ఆహారంలో తగినంత పీచు పదార్థం ఉండేలా చూసుకుంటే పోటీన్ ఫుడ్ వల్ల మలబద్ధకం తలెత్తకుండా ఉంటుంది ఉదయం అల్పాహారంలో బ్రెడ్, శాండ్‌విచ్‌లకు బదులుగా గోధుమ రవ్వతో చేసిన పెసలతో చేసిన పొంగల్, పెసరట్టు, రాగి, క్యారట్ ఇడ్లీ లాంటివి ఇవ్వాలి కేకల తయారీలో డ్రై ఫ్రూట్స్, పళ్ల ముక్కలు ఎక్కువగా వాడాలి బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఉడకబెట్టిన సెనగలు, మొలకలు అందుబాటులో ఉంచాలి ఫ్రిజ్ ట్రేలలో చాక్లెట్లు, బిస్కెట్లకు బదులుగా పళ్లు, సలాడ్లు, పాలు, గుడ్లు ఉంచాలి. ఎక్కువగా ఆటలాడుతూ ఉంటారు కాబట్టి రోజుకి కనీసం గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినేలా చూసుకోవాలి. ఉదయం, సాయంత్రం కలిపి కనీసం అర లీటరు పాలు తాగేలా చూసుకోవాలి ఉడికించిన సెనగలు, బొబ్బర్లు ఎక్కువ సమయంపాటు శక్తినిస్తాయి. కాబట్టి బాస్కెట్‌బాల్, క్రికెట్‌లాంటి ఆటల్లో పాల్గొనే పిల్లలకు వీటిని శ్నాక్స్‌గా ఇస్తూ ఉండాలి. టీనేజ్‌లో... కొంతమంది టీనేజర్లు...మరీ ముఖ్యంగా అమ్మాయిలు బరువు పెరిగిపోతామనే బెంగతో తగినంత ఆహారం తీసుకోకుండా పోషక లో?లకు గురవుతూ ఉంటారు. ఇలాంటి టీనేజర్లను కనిపెట్టి తల్లులు పౌష్టికాహారం వల్ల భవిష్యత్తులో ఒరిగే ప్రయోజనాల గురించి వారికి అవగాహన కల్పించాలి చిన్న వయసు నుంచే శరీరానికి పోషకాలు అందిస్తూ గర్భం దాల్చే సమయానికి శరీరాన్ని ఎలా సన్నద్ధం చేయాలో, అలా చేయకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయో వివరించాలి ఉదయం అల్పాహారం స్కిప్ చేయకుండా చూసుకోవాలి తగినంత క్యాల్షియం, పోటీన్ తీసుకుంటూ వ్యాయామం చేస్తే ఎత్తు పెరగటంతో?టు, చక్కటి శరీర సౌష్టవం కూడా సొంతమవుతుంది.

### 45 ఏళ్ల నుంచి వృద్ధాప్యం వరకూ...

ఈ వయసు స్త్రీలలో హార్మోన్ల స్రావాలు తగ్గిపోతాయి కాబట్టి శరీరం కాల్షియంను శోషించుకునే శక్తి కోల్పోతుంది. ఫలితంగా ఎముకలు, కీళ్ల నొప్పులు మొదలవుతాయి. పురుషుల్లో కండరాలు పటుత్వం కోల్పోతాయి కాబట్టి క్యాల్షియంను సప్లిమెంట్ల రూపంలో తీసుకోవటం అవసరం. దీంతోపాటు మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజ లవణాల సప్లిమెంట్లను వైద్యుల సూచనమేరకు వాడాలి˘ఈ వయస్కుల్లో కంటి చూపు, జ్ఞాపకశక్తి తగ్గిపోతూ ఉంటుంది. బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు ఉండే కాలిఫ్లవర్, క్యారెట్, చిలకడ దుంపలు, గుమ్మడికాయ మొదలైనవి తీసుకోవాలి˘వాల్‌నట్స్, బాదం కూడా ఎక్కువగా తినాలి.

# వెళ్లొద్దామా భూటాన్.. తక్కువ ధరలోనే ఐఆర్సీటీసీ ప్యాకేజీ..



సమ్మర్లో టూర్ వెళ్దామని వెళ్లలేకపోయారా? దగ్గరలోని ఏదైనా టూరిస్ట్ స్పాట్ కి.. అవకాశం ఉంటే వేరే దేశానికి వెళ్లాలని ఆలోచన చేస్తున్నారా? అయితే మీకో గుడ్ న్యూస్. మన పొరుగు దేశమైన భూటాన్ ను సందర్శించడానికి భారతీయ రైల్వేకు చెందిన ఐఆర్సీటీసీ కొత్త ప్యాకేజ్ ను తీసుకొచ్చింది. సాధారణంగా జూన్ లో స్కూళ్లు, కళాశాలలు రీ ఓపెన్ అవడం.. జూలైలో వర్షాలు బాగా కురుస్తాయి కాబట్టి ఎక్కడైనా టూర్ వెళ్లాలన్నా కాస్త ఇబ్బంది. అందుకే ఆగస్టులో అయితే కాస్త తీరిక దొరకుతుంది. సరిగ్గా ఆ నెలలోనే ఐఆర్సీటీసీ భూటాన్ టూర్ ప్యాకేజీని అందిస్తోంది. తక్కువ బడ్జెట్లో విదేశాలకు వెళ్లాలను ప్లాన్ చేసుకునే వారికి ఇది సరైన డెస్టినేషన్. స్నేహితులతో వెళ్లాలన్నా, కుటుంబాలతో, పిల్లలను తీసుకొని వెళ్లాలన్నా.. హనీమూన్ ట్రిప్ వేయాలన్నా ఇదే సరైన వేదిక. ఇక్కడ మీకు చూడటానికి చాలా ప్రదేశాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఐఆర్సీటీసీ భూటాన్ టూర్ కి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడూ చూద్దాం..

### ది ల్యాండ్ ఆఫ్ ది థండర్ డ్రాగన్..

మీరు ఆగస్టు నెలలో భూటాన్‌కు ట్రిప్ ప్లాన్ చేస్తున్నట్లయితే, మీరు ఐఆర్సీటీసీ ప్యాకేజీని తీసుకోవచ్చు. వాస్తవానికి, ఆగస్టు నెలలో, ఐఆర్సీటీసీ 7 రాత్రులు, 8 పగళ్లు ప్రత్యేక ప్యాకేజీతో వచ్చింది. దీనిలో మీరు భూటాన్‌లోని 3 అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. ఐఆర్సీటీసీ ఈ ప్యాకేజీకి ది ల్యాండ్ ఆఫ్ ది థండర్ డ్రాగన్ అని పేరు పెట్టింది. భూటాన్ విత్ కామాఖ్య టెంపుల్ ఎక్స్ చెన్నై ప్యాకేజీ పేరుతో ఈ టూర్ ఆగస్టు 15న చెన్నైలో ప్రారంభమవుతుంది.

### ఈ ప్యాకేజీలో ఇవి ఉంటాయి..

ఈ ప్యాకేజీలో మీరు పారో, పునాఖాతో పాటు భూటాన్ రాజధాని థింపూని సందర్శిస్తారు. ట్రావెలింగ్ మోడ్ విషయానికి వస్తే మీరు విమానంలో భూటాన్ చేరుకుంటారు. మీరు ఇండిగో ఎయిర్‌లైన్స్, డ్రక్ ఎయిర్ విమానాల ద్వారా చెన్నై నుంచి గౌహతి మీదుగా పారోకి ప్రయాణిస్తారు. విమాన టికెట్ ఎకానమీ క్లాస్‌గా ఉంటుంది. ఈ ప్యాకేజీలో మీరు త్రీ స్టార్ హోటల్‌లో బస చేసే అవకాశం ఉంటుంది. ఇందులో మీరు పారోలో 3 రాత్రులు, థింపులో 2 రాత్రులు, పునాఖా, గౌహతిలో ఒక్కొక్క రాత్రి గడుపుతారు. మూడు భోజనాలు ఈ ప్యాకేజీలో ఉంటాయి. ఇందులో 7 బ్రేక్‌ఫాస్ట్‌లు, 7 లంచ్‌లు, 7 డిన్నర్లు ఉంటాయి.

### ఏం చూస్తామంటే..

ఈ ప్యాకేజీలో, మీరు సైట్‌ను వీక్షించడానికి రోలర్ కోస్టర్/కోస్టర్‌పై వెళ్తారు. సైట్ సీన్‌లో ప్రవేశ టికెట్ కూడా ఉంటుంది. ప్యాకేజీలో మీరు థింపు, పారో, పునాఖాలోని అనేక ప్రదేశాలను చూడగలుగుతారు. అలాగే, తిరిగి వచ్చినప్పుడు గౌహతిలోని కామాఖ్య ఆలయాన్ని కూడా సందర్శిస్తారు. ఈ ప్యాకేజీలో ఇంగ్లీష్ మాట్లాడే టూర్ గైడ్ కూడా ఉంటుంది. ఇది కాకుండా, టూర్ మేనేజర్ సర్వీస్, భూటాన్ కోసం అనుమతి, భూటాన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఫీజు, టీసీఎస్, జీఎస్టీ వంటివి ప్యాకేజీలోనే కవర్ అవుతాయి.

### ప్యాకేజీ ధర..

షేరింగ్ ప్రాతిపదికన ముగ్గురు వ్యక్తులు ఈ ప్యాకేజీని బుక్ చేసుకుంటే, ప్యాకేజీ ధర ఒక్కో ప్రయాణికుడికి రూ.87,800. అదేవిధంగా ఇద్దరు వ్యక్తుల ప్యాకేజీ ధర ఒక్కో ప్రయాణికుడికి రూ.92,000. ఎవరైనా ఈ ప్యాకేజీని ఒకే వ్యక్తికి మాత్రమే బుక్ చేస్తే, అతను రూ. 1,06,500 చెల్లించాలి. పిల్లలకు ఈ ప్యాకేజీ ధర రూ.74,500 నుంచి రూ.68,900. మీరు ఐఆర్సీటీసీ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా ఆన్‌లైన్‌లో ఈ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో మీరు ఐఆర్సీసీటీసీ కార్యాలయానికి వెళ్లవలసి ఉంటుంది.

# చల్లని బీర్ తాగితే .. చక్కని ఆరోగ్యం..అధ్యయనాలు ఏం చెబుతున్నాయో తెలుసా..



మనలో చాలా మంది బీరు తాగడం గురించి భిన్నాభిప్రాయాలను కలిగి ఉంటారు.కొందరు బీరు తాగే వ్యక్తులపై ఏకంగా తాగుబోతులనే ముద్ర వేస్తూ ఉంటారు.అయితే బీరు తాగడం వల్ల మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.ఎక్కువ మోతాదులో బీరు తీసుకోవడం వల్ల శరీరానికి నష్టమే అయినప్పటికీ తగిన మోతాదులో బీరును తీసుకుంటే శరీరానికి చాలా మంచిదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

వాతావరణం హాట్ హాట్‌గా ఉన్నప్పుడు ఒక చల్లని బీర్ కొడితే ఎలా ఉంటుంది? ఆ మజాయే వేరు కదా! అవును, మరి. మజాగానే ఉంటుంది. అయితే దాని టేస్ట్ తెలిసిన వారికే ఆ మజా అందుతుంది. లేదంటే అందదు. అంటే డ్రింకింగ్ అలవాటు ఉన్నవారైతేనే బీర్ టేస్ట్‌ను ఎంజాయ్ చేయగలుగుతారని అర్థం. కానీ మోతాదుకు మించి తాగితే బీర్‌తోనూ అనర్థాలు తప్పవు, బీర్ తాగడం అనేది ఇప్పుడు చాలా మాములు విషయం అయిపోయింది, ఒకప్పుడు మందు తాగాలంటే అది చాలా పెద్ద తప్పుగా భావించేవారు, కాని ఇప్పుడు ఫ్రెండ్స్ కలిసిన, క్రికెట్ మ్యాచ్ ఉన్న, పండగలకి చుట్టాలు వచ్చిన, వీకెండ్ అయిన ఖచ్చితంగా బీరు పొంగాల్సిందే అన్నట్టుగా మారిపోయింది కాలం. ఫ్రెండుకు జాబొచ్చినా.. గర్ల్ ఫ్రెండ్ హ్యాండిచ్చినా.. ఇంటికి సుట్టమొచ్చినా.. రాకరాక వానొచ్చినా.. మస్తు..ఖుషీగా ఓపెన్ చేసేది బీర్ బాటిలే. అవును.. బాధైనా, సంతోషమైనా, వేడుకైనా, వేదనైనా బీర్తో షేర్ చేసుకోవడం మనోళ్లకు బాగా అలవాటైపోయింది. అయితే.. బీర్ తాగితే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నాయి కొన్ని స్టడీలు. బావొచ్చినా, బంధువొచ్చినా ఆఖరికి బాధొచ్చినా బీర్ తో వెల్ కమ్ చెప్తారు. చాలామంది. ఇంటికొచ్చిన చుట్టానికి బీర్ తో మర్యాద చేయకపోతే అదొక నామోషీ అని ఫీలవుతుంటారు. మద్యసానం ఆరోగ్యానికి హానికరం .. థియేటర్లో సినిమా స్టార్టవడానికి ముందు ఈ యాడ్, ముఖేష్ యాడ్ ఉండాల్సిందే. కానీ.. మనోళ్లు అవన్నీ పట్టించుకుంటరా? ఇంటర్వెల్ కాంగనే... బయటికి పోయి ఓ దమ్ము గుంజి వస్తారు.. సినిమా అయిపోయి ఇంటికి వెళ్లేటప్పుడు మధ్యలో వైన్? షాపునకు వెళ్లి చల్లటి బీరు తాగి .. ఇంటికి వెళ్లిన తరువాత తల్లో.. పెళ్లామో అరుస్తారని అంతో.. ఇంతో తిని గుర్రుపెడుతారు.

బీర్? తాగితే పొట్ట రాదు..

బీర్ ప్రేమికులందరికీ ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ ఓ వార్త మోసుకొచ్చింది. బీరు తాగితే ఆరోగ్యానికి ఎన్నో లాభాలున్నాయని పరిశోధకులు తెలిపారు. ఈ విషయం ఆ యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో తేలిందట. బీర్ తాగితే.. పొట్ట పెరుగుతుందని చాలామంది అనుకుంటారు. అందుకే.. చాలాసార్లు బీర్ తాగాలని ఉన్నా.. పొట్ట వస్తుందేమో అని భయపడి ఇంకో మార్గం చూసుకుంటారు. అయితే.. బీర్ తాగితే పొట్ట రాదని ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ చేసిన పరిశోధనల్లో వెల్లడైందని సైంటిస్టులు తెలిపారు. బీరులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఆ యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలతో పోరాడుతాయట. శరీరంలో క్యాన్సర్ కణాలను అభివృద్ధి చేసే ఎంజైములతో బీర్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫైట్ చేసి వాటిని నాశనం చేస్తాయట. ఒరెగాన్ యూనివర్సిటీకి చెందిన సైంటిస్టులు చేసిన స్టడీలో ఈ విషయం తేలింది.

మెరుగైన కంటి చూపు కోసం బీర్ ?తాగితే....

గట్టిగా రెండు బీర్లు తాగితే... కళ్లు తిరుగుతాయి. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అని స్కూల్లో చదువుకున్న సోషల్ లెసన్ కళ్లముందు ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఈ ముచ్చట పక్కకు పెడితే.. బీరు తాగడం వల్ల వయసు మీద పడిన తర్వాత వచ్చే దృష్టిలోపం సమస్య రాదట. కెనడాలో చేసిన స్టడీలో ఈ విషయం బయటపడింది. ప్రతిరోజూ ఓ గ్లాస్ బీర్ తాగితే.. కంటిచూపు మెరుగవుతుందట. శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు యాక్టివ్ గా పనిచేస్తాయట. అంతేకాదు బీర్ తాగినప్పుడు ఒత్తిడంతా పోతుందట. ఆ సమయంలో బ్లడ్ ప్రెషర్ కూడా అదుపులోకి వస్తుందట. ఇది ఎవరో చెప్పిన ముచ్చట కాదు.. హార్వర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు హైబీపీతో బాధపడుతున్న కొంతమందికి బీర్? తాగించి వారు చేసిన అధ్యయనంలో తేలింది.

బీర్ తాగితే గుండెపోటు రాదంట....

మనిషి పదికాలాల పాటు చల్లగా,ఆరోగ్యంగా ఉండాలంటే గుండె బాగుండాలి. దాని పనితీరులో ఏమాత్రం తేడా వచ్చినా... అంతే సంగతులు. బ్రిటీష్ మెడికల్ జర్నల్ పబ్లిష్ చేసిన ఓ ఆర్టికల్‌లో బీర్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం 24.7 శాతం తగ్గుతుందని తేల్చారు. ఇందుకు కారణం ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు గుండెకు మేలు చేయడమేనట. లండన్ యూనివర్సిటీ వాళ్లు చేసిన అధ్యయనంలో ... బీర్ తాగడం వల్ల బెల్లీ ఫ్యాట్ వస్తుందనేది అబద్ధం అని తేలింది. కొవ్వు పెరగడం, పొట్ట రావడం సంగతి అటుంచితే... ఇందులోని ఫ్లేవనాయిడ్లు బరువు తగ్గించడానికి తోడ్పడుతాయట.

బీర్ తాగితే కిడ్నీలో రాళ్లు మాయం

శరీరానికి ఎంత ఫైబర్ అందితే.. బాడీఅంత దృఢంగా అవుతుంది. జీవక్రియలు అంత సక్రమంగా జరుగుతాయి. ఈవిషయం ఏ డాక్టరును అడిగినా చెప్తారు. అందుకే.. ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్నఆహారం తీసుకొమ్మని సలహా ఇస్తుంటారు.అయితే.. బీర్లో ఫైబర్ పుష్కలంగా దొరుకుతుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. ఇక కిడ్నీల్లో రాళ్లతో బాధపడేవారికి డాక్టర్లు వీలైనంత ఎక్కువ నీళ్లు తాగమని చెప్తారు. దొరికితే కలుషితం కాని స్వచ్ఛమైన కల్లు తాగమని చెప్తారు. కల్లు దొరికితే ఓకే. కానీ... పట్నంలో నాణ్యమైన కల్లు దొరకదు కాబట్టి కిడ్నీల్లో రాళ్లతో బాధపడే వారికి అప్పుడప్పుడు

బీరు తాగమని సలహా ఇస్తారు.ఎందుకంటే బీర్లో రాళ్లు కరిగించే గుణాలున్నాయి. పొటాషియం, మెగ్నీషియం బీరులో పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్లు కరిగించడానికిసహాయపడతాయి.

బీర్ లో బీ విటమిన్?..

ఆరోగ్యంగా ఉండండి..రన్ అవుట్ కాకండి' అంటూ సిగరెట్ యాడ్లో రాహుల్ ద్రావిడ్ చెప్పేమాటలు గుర్తున్నాయా.... బీ-విటమిన్ తక్కువై ఆరోగ్యం విషయంలో కూడా రన్ అవుట్ కావొద్దంటే రోజుకో గ్లాసుబీర్ తాగమని చెప్తున్నారు పరిశోధకులు. బీర్? లో బి-విటమిన్? కంటెంట్? పుష్కలంగాఉంటుంది. కణాల ఆరోగ్యాన్ని బి-విటమిన్లు పెంచుతాయి. ఆరోగ్యానికి మాత్రమే కాదు..అందానికి కూడా బీర్ చాలా ఉపయోగపడుతుంది. వెంట్రుకల ఆరోగ్యం కోసం, పటుత్వం కోసం రకరకాల షాంపూలు, నూనెలు, ప్యాక్లు వాడి అలసిపోయారా? అయితే.. ఈ సారి బీర్ తో మీ జుట్టు కడిగిచూడండి. తేడామీరే గమనిస్తారు. అల్రెడీ మార్కెట్లో బీర్ షాంపూలు దొరుకుతున్నాయి కదా...

డయాబెటిస్...

బీర్లలో ఉండే ఆల్కహాల్ ఇన్సులిన్ సెన్సిటీవిటీని అధికం చేస్తుందట. దీని వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు తగ్గుతాయట. 2011లో హార్వర్డ్? యూనివర్సిటీ పరిశోధకులు చేసిన ఓ రీసెర్చి ప్రకారం తరచూ తగిన మోతాదులో బీర్లను తాగుతున్న వారిలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు 25 శాతం వరకు తగ్గుముఖం పట్టాయట. బీర్లలో ఉండే సాల్యుబుల్ ఫైబర్ డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తుందట.ఏదైనా సరే మోతాదుగా తీసుకుంటే ఎటువంటి అనర్థాలు ఉండవు, మోతాదు మించితేనే అనారోగ్యం పాలు కావాల్సివస్తుంది, కాని బీరుని మితంగా తీసుకుంటే చాలా ఉపయోగాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది, ఆరోగ్యంగా ఉన్న మగ లేదా ఆడ మనిషి రోజుకు 12 ఔన్సుల (దాదాపు 350 ఎంఎల్) మోతాదులో బీర్ తాగితే దాంతో ఎన్నో ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయట. ఎన్ని బెనిఫిట్స్ ఉన్న తక్కువ మోతాదులో తాగితేనే అవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి, అదే పనిగా ఎక్కువ మోతాదులో బీర్లు తాగితే హార్ట్ సమస్యలతో పాటు, కిడ్నీ సమస్యలు వచ్చే ఆవకాశం ఉందని వైద్య నిపుణులు చెప్తున్నారు, సూపర్ స్టార్ రజినికాంత్ చెప్పినట్టుగా భోజనం అయిన.. బీరు అయిన మితంగా తీసుకుంటేనే ఔషదం.... అమితంగా తీసుకుంటే విషం అని గుర్తుపెట్టుకోండి.